



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 255, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, వెల రూ. 2 రూ/ సోమవారం - 23 - 09 - 2024 సెల్ : 9441626873 , 8333857773

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఇరాన్ బొగ్గుగనిలో పేలుడు.. 30 మంది మృతి

ఇరాన్‌లోని బొగ్గుగనిలో శనివారం రాత్రి జరిగిన భారీ పేలుడులో కనీసం 30 మృతి చెందినట్లు సమాచారం



ఇరాన్‌లోని బొగ్గుగనిలో రాత్రి జరిగిన భారీ పేలుడులో మిగతా..2లో

## రమాత్ డేవిడ్ వాయుసేన స్థావరంపై హెజ్‌బొల్లా దాడి

400 రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసిన ఇజ్రాయెల్



హెజ్బొల్లా ప్రతీకారదాడులను తీవ్రం చేసింది. తాజాగా ఆదివారం తెల్లవారుజామున నాలుగు విడతలుగా రాకెట్లను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. ఈ క్రమంలో కీలక నౌకా నగరమైన హైఫా, మిగతా..2లో

## కేంద్ర మంత్రి హెలికాప్టర్ కు ఇంధనం కొరత..

## రోడ్డు మార్గంలో ప్రయాణించిన రాజ్ నాథ్



రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హెలికాప్టర్ ఇంధనం కొరతతో నిలిచిపోయింది. దీంతో చేసేదేంలేక కేంద్ర మంత్రి రోడ్డు మార్గంలో ప్రయాణించారు. బీజేపీ చేపట్టిన పరివర్తన్ ర్యాలీలో భాగంగా రాజ్ నాథ్ సింగ్ శనివారం ఝూర?ండ్ లోని గఢ్వాల్ కు చేరుకున్నారు. అక్కడ సభలో ప్రసంగించిన తర్వాత మిగతా..2లో

## ఉండవల్లిలోని సీఎం నివాసానికి వచ్చిన

# టీటీడీ అధికారులు, అర్చకులు

**తిరుమల బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం**

**శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించిన టీటీడీ**

**అక్టోబరు 4 నుంచి 12 వరకు తిరుమలలో దసరా బ్రహ్మోత్సవాలు**

**సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేత**



కలియుగ ప్రత్యక్ష దైవంగా వెలుగొందుతున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, అర్చకులు నేడు అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి... శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఇవాళ ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకు లు, వేదపండితులు చంద్రబాబుకు వేదాశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులకు, అర్చకులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి తిరుమల తిరుపతి దేవస్థానం మిగతా..2లో

## తప్పులు చేసినవారిని

# జగన్ ఎలా సమర్థిస్తారు?

**తప్పులు జరుగుతుంటే చేతులు కట్టుకొని కూర్చోలేం**

**వైకాపా పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు.**

**తప్పులు జరుగుతుంటే చేతులు కట్టుకొని కూర్చోలేం**

**పవన్ ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభం**

**నంబూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షకు శ్రీకారం**

**11 రోజుల పాటు కొనసాగనున్న దీక్ష**

**అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న పవన్ కల్యాణ్**

అమరావతి: వైకాపా పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ప్రారంభించారు. 11 రోజుల పాటు ఆయన దీక్ష కొనసాగించనున్నారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్ష చేపట్టిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో రథాలు తగులబెట్టారని.. ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు. రాముడి విగ్రహంలో తల తొలగిస్తే ఆనాడు పోరాడామన్నారు. ఏ మతమైనా మనోభావాలు దెబ్బతినకూడదన్నారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామని పవన్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "2019 నుంచి సంస్కరణల పేరుతో వైకాపా చాలా మార్పులు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. దీనికి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసమే వైకాపా నాయకులు విమర్శిస్తున్నారు. తిరుమల శ్రీవారి లడ్డూను మహాప్రసాదంగా భావిస్తాం. మహా



ప్రసాదాన్ని కూడా కల్తీ చేస్తారా? ఆవేదన కలుగుతోంది. ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. అపవిత్రం చేస్తే ఏం మాట్లాడకుండా ఉండాలా? ఇదంతా జరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారు? తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. వేదన కలిగినప్పుడు పోరాడతాం. ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. పరస్పర విశ్వాసాలను గౌరవించుకోవడం చాలా అవసరం. దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే. క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాలి" మిగతా..2లో

## సింగరేణి కార్మికులకు ఇచ్చింది

# బోనస్ కాదు..బోగస్

- అవినీతిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ సర్కార్
- పొంగులేటి సవాల్ స్వీకరించిన కేటీఆర్.. సీఎం కుర్చీకి ఎసరు అంటూ..
- నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు బిల్డింగ్, లేఅవుట్ అనుమతుల ఫైళ్లను నెలల తరబడి వారి దగ్గరే పెట్టుకోవడంతో పర్మీషన్ల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడి ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపై ప్రభావం చూపుతోందని కొందరు ఆరోపిస్తున్నారు.



హైదరాబాద్: సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదు.. బోగస్ అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు మిగతా..2లో

## న్యూయార్క్ ఈవెంట్లో పాల్గొనడానికి

# ఆసక్తిగా ఎదురు చూస్తున్నా

**297 భారతీయ పురాతన వస్తువులు వెనక్కి..**

- అక్రమ రవాణా సహా వివిధ మార్గాల్లో భారత్ నుంచి తరలిపోయి అమెరికాను చేరిన కళాఖండాలు తిరిగి స్వదేశానికి చేరనున్నాయి.
- క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమం, డెలావేర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.




## కుట్రపూరితంగా జగన్‌పై

# నిందలేస్తున్నారు



కావాలనే కుట్రపూరితంగా వైఎస్ జగన్ పై నిందలేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఇంటిపై దాడి చేసి బీజేపీ ఆనందపడాలని చూస్తుందా అని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ విషయాన్ని డైవర్ట్ చేసేందుకే ఈ దాడులకు తెర లేపారని ఫైర్ అయ్యారు. బట్ట కాల్చి మీద వేయడం సరికాదని.. దమ్ముంటే నిరూపించాలని మిగతా..2లో

## 'పొన్నం'కు అవగాహన లేదు



**నిజాలు చెప్తే భుజాలెందుకు తడుముకుంటున్నారు**

**తనను విమర్శించే క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి పొన్నం ప్రభాకర్ అవగాహనారాహిత్యం బయటపడిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.**

సిద్ధిపేటజిల్లా: తనను విమర్శించే క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి పొన్నం ప్రభాకర్ అవగాహనారాహిత్యం బయటపడిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టుపై పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు కాదని కాంగ్రెస్ ప్రభుత్వమే నిరూపించిందని హరీశ్‌రావు పునరుద్ఘాటించారు. మిగతా..2లో

# వాస్తవాలు నిగ్గు తేల్చాలి

**ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ లేఖ**

**తిరుమల లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు**

**వాస్తవాలు వెలికితీయాలంటూ ప్రధాని మోదీని కోరిన జగన్**


**కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెల్లడి**

**సున్నితమైన అంశాన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని విమర్శలు**



తిరుమల లడ్డూ వ్యవహారంలో తమపై తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. శ్రీవారి లడ్డూ కల్తీ అంశంలో నిజానిజాలు వెలికితీయాలని తన లేఖలో కోరారు. చంద్రబాబు అసత్య ప్రచారాలు చేస్తున్నాడంటూ ఆరోపించారు. 100 రోజుల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ వివాదంతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, తిరుమల సంప్రదాయాలపై అపోహలు పెంచే విధంగా ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఇది ఎంతో సున్నితమైన అంశం అని, దీన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని జగన్ తన లేఖలో విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవికి అప్రదిష్ఠ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని, మిగతా..2లో

## 'తల్లికి వందనం' పథకం కచ్చితంగా అమలు చేస్తాం



**జగన్ పాలనలో 20 టీఎంసీలు కూడా రాయలసీమకు అందించలేదు**

**ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయింది.**

ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయింది. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. మిగతా..2లో

## ‘పొన్నం’కు అవగాహన లేదు

కాగా, శనివారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం ప్రభాకర్ హరీశ్‌రావుపై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తీవ్ర విమర్శలు చేశారు. దీనికి హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిష్ప్రయోజనంగా మారిందని, ఎల్లంపల్లి జలాలతోనే మల్లన్నసాగర్ నిండిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు హరీశ్ రావు ఆదివారం కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు అదే కాళేశ్వరం వ్యవస్థను మాత్రం బ్రహ్మాండంగా వినియోగించుకుంటూ “కాళేశ్వరం ప్రాజెక్టు వృథా” అన్న సిద్ధాంతాన్ని వారే అబద్ధమని నిరూపిస్తున్నారన్నారు. నన్ను విమర్శించే పనిలో కాళేశ్వరం ప్రాజెక్టుపై మళ్ళీ తన అవగాహన రాహిత్యాన్ని పొన్నం బయట పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఇవాళ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. మల్లన్నసాగర్ వద్ద నిజాలు చెబితే దానికి పొన్నం భుజాలు తడుముకొని “మేము ఎత్తిపోసింది కాళేశ్వరం నీళ్ళు కావు ఎల్లంపల్లి నీళ్ళు” అని నీళ్ళు నములుతున్నాడని సెటైర్ వేశారు. ఎల్లంపల్లి నీరే అయినా అవి కాళేశ్వరం నీళ్లే.. ఎత్తిపోసింది కాళేశ్వరం పంపింగ్ వ్యవస్థ ద్వారానే అని ఇకనైన పొన్నం ప్రభాకర్ ఒప్పుకోవాలన్నారు.

## ‘తల్లికి వందనం’ పథకం కచ్చితంగా అమలు చేస్తాం

ఈ నేపథ్యంలో ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. దీంతో తాజాగా ‘తల్లికి వందనం’ పథకం పై మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం ‘తల్లికి వందనం’ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.15వేల చొప్పున ఇస్తామన్నారు.2019లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన 9 నెలలకు ‘అమ్మ ఒడి’ అమలు చేశారు. ఇప్పుడు రెండు, మూడు నెలలకే అమలు చేయలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రూ.15వేలు అని చెప్పి తక్కువ డబ్బులు ఇచ్చి మోసం చేశారు అని చెప్పారు. వైసీపీ పాలనలో ఐదేళ్లలో ఒక ఏడాది పథకాన్ని అమలు చేయలేదు అని విమర్శించారు.జగన్ పాలనలో హంద్రీనీవా పనులు వెనుకబడిపోయాయని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. నంద్యాల జిల్లాలో పర్యటించిన ఆయన.. మల్యాల పంప్‌హౌస్‌ను పరిశీలించారు.3,850 క్యూసెక్కులు ఎత్తిపోసేలా గతంలో చంద్రబాబు హయాంలో దీన్ని నిర్మించారని చెప్పారు. జగన్ పాలనలో కనీసం 20 టీఎంసీలు కూడా రాయలసీమకు అందించలేదన్నారు. హంద్రీనీవాను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. గత ఐదేళ్లలో వైకాపా చేసిన పాపాలు, తప్పులు సరి చేస్తున్నామన్నారు.అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను జగన్ పరామర్శించలేదని మండిపడ్డారు. కృష్ణా నదికి వరదలొస్తే చంద్రబాబు బస్సులో ఉంటూ పరిస్థితులను చక్కదిద్దారన్నారు. నెలలో రెండు సార్లు పర్యటించి సీమ ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చేస్తామని నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు.

## వాస్తవాలు నిగ్గు తేల్చాలి

టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రధాని మోదీని కోరారు.తన రాజకీయాల కోసం చంద్రబాబు.. టీటీడీ ప్రతిష్టను దిగజార్చారంటూ ప్రధాని మోదీకి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారు.“స్వామివారి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సున్నితమైన అంశాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారు. సీఎం పదవి ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించారు. టీటీడీ సాంప్రదాయాలపై అనుమానాలు పెంచే విధంగా మాట్లాడారు. టీడీపీ ప్రతిష్టను దిగజార్చిన చంద్రబాబుకు బుద్ధి చెప్పాలి” అని లేఖలో వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.“లడ్డూ వివాదంలో వాస్తవాలు ప్రపంచానికి తెలియాలి.. వాస్తవాలు నిగ్గు తేల్చాలని ప్రధానికి లేఖ రాశారు.తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ అంశం దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న వేళ ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ప్రధాని మోడీకి సంచలన లేఖ రాశారు.ఈ లేఖలో కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేస్తూ సంచలన విషయాలు వెల్లడించారు. లేఖలో తిరుమల తిరుపతి దేవస్థానాల పవిత్రతను, చిత్తశుద్ధిని, ప్రతిష్టను కోలుకోలేని విధంగా దెబ్బతీసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వెంకటేశ్వర స్వామికి భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఉన్నారని, ఈ సున్నితమైన పరిస్థితిని జాగ్రత్తగా నిర్వహించకపోతే, సుదూర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి టీటీడీ పై అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలు హిందువుల మనోబావాలు దెబ్బతీసేలా ఉన్నాయి. టీటీడీ యొక్క పరిపాలనను పర్యవేక్షించే అధికారం దర్మకర్తల మండలికి ఉంటుందని, ఆలయ వ్యవహారాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానిది తక్కువ పాత్ర ఉంటుందని వెల్లడించారు. నెయ్యి సేకరణ ఈ-టెండరింగ్ ప్రక్రియలో జరుగుతోందని, టెండరింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత తక్కువ కోట్ చేసిన సరఫరాదారుని ఎంపిక చేసి, వారి ఆమోదం కోసం బోర్డ్ ఆఫ్ ట్రస్టీల ముందు ఉంచబడుతుందని తెలిపారు. అలాగే ఆలయానికి చేరే నెయ్యి ఉన్న ట్యాంకర్తో పాటు నెయ్యి యొక్క స్వచ్ఛత, ఉత్పత్తి యొక్క నాణ్యతకు సంబంధించి, ప్రతి ట్యాంకర్ నుండి మూడు నమూనాలను సేకరించి పరీక్షిస్తారని, మూడు నమూనాలు పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే నెయ్యిని ఉపయోగించడానికి అనుమతించబడుతుందని తెలిపారు.ఈ నమూనాలలో ఒకటి కూడా నాసిరకం అని తేలితే, ట్యాంకర్ తిరస్కరించబడుతుందని, అందువల్ల, ప్రసాదాల తయారీలో నాణ్యత లేని పదార్థాలను ఉపయోగిస్తున్నారనే ప్రశ్న తలెత్తే అవకాశమే లేదని చెప్పారు. వైసీపీ హయాంలో 18 సార్లు ట్యాంకర్లు తిరస్కరణకు గురై లోపలికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదని, అటువంటి దృఢమైన విధానాలు, పద్ధతులు అమలులో ఉన్నందున, కల్తీ నెయ్యి గుండా వెళ్ళడం, ప్రసాదం తయారీలో ఉపయోగించడం అసాధ్యమని స్పష్టం చేశారు. ఇక పైన వివరించిన విధానం గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉందని, బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి వాస్తవానికి, టీటీడి పనితీరుపై సమీక్ష జరిపి, పతిష్టతను ప్రజల దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ అంశంలో సీఎం వ్యవహరించిన విధానం పూర్తిగా సామాజికంగా లేదని, దీనిపై కేంద్రం కలగజేసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని జగన్ కోరారు.

## ఆర్టికల్ 370ని ఏ శక్తీ తిరిగి తీసుకురాలేదు

ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.“జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగ అధికరణం 370 రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కానీ, అధికారం వచ్చాక ఆ ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామని ఫరూక్ అబ్దుల్లా చెబుతున్నారు. ఏ శక్తీ దాన్ని తిరిగి తీసుకురాలేదు. ఇప్పుడు ఈ ప్రాంతంలో బంకర్ల అవసరం లేదు. ఎందుకంటే.. కాల్పులు జరిపే సాహసం ఎవరూ చేయలేరు. జమ్మూకశ్మీర్‌లో కేవలం మన దేశ త్రివర్ణ పతకం మాత్రమే రెపరెపలాడుతుంది” అని అమిత్ షా పేర్కొన్నారు.

## కుట్రపూరితంగా జగన్‌పై నిందలేస్తున్నారు

సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వంలో వచ్చిన రిపోర్టుతో జగన్ కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. జగన్ మీద రాజకీయ కక్ష ఉంటే నేరుగా తేల్చుకునేందుకు రావాలని, అంతేగాని దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు జగన్ ఇల్లు, పార్టీ ఆఫీస్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని అంబటి పిలుపునిచ్చారు. తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబు రాజకీయం చేసేందుకు ప్రయత్నింస్తున్నారని ఆరోపించారు. జూన్ నెలలో వచ్చి రిపోర్టును పట్టుకుని జగన్ మీద కుట్రపూరితంగా నిందలు వేయడం సరికాదని అంబటి హితవు పలికారు.

## ఇరాన్ బొగ్గుగనిలో పేలుడు.. 30 మంది మృతి

కనీసం 30 మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ వెల్లడించింది.తబాసలోని బొగ్గు గనిలోని మిథేన్ గ్యాస్ లీక్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. ఘటనా స్థలం టెహ్రాన్‌కు 540 మైళ్ల దూరంలో ఉంది.పేలుడు జరిగే సమయానికి గని సొరంగ మార్గంలో సుమారు 69 కార్మికులు ఉన్నట్లు సమాచారం. వీరిలో 24 మంది శిథిలాల మధ్యలో చిక్కుకుపోగా.. మరో 28 ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వీరిలో కొందరికి ఆస్పత్రిలో చికిత్సను అందిస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఈ ఘటనపై స్పందించారు. బాధితులకు అవసరమైన సాయం తక్షణమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.ఇరాన్‌లో గనుల్లో భారీ ప్రమాదాలు చోటు చేసుకోవడం ఇదే తొలిసారి కాదు. 2013లో 11 మంది, 2009లో 20 మంది గనుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక 2017లో జరిగిన పేలుడులో ఏకంగా 42 మంది ప్రాణాలు కోల్పోయారు.

## రమాత్ డేవిడ్ వాయుసేన స్థావరంపై హెజ్‌బొల్లా దాడి

రమాత్ డేవిడ్ ఎయిర్ బేస్, నజారీత్, అఫులా, దిగువ గిల్లీ ప్రాంతాలపై ఇవి పడ్డాయి. ఇక శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకర వైమానిక దాడులు నిర్వహించింది. ఈ విషయాన్ని ఆర్మీ రేడియో కెఎన్ఏ ధ్రువీకరించింది.హెజ్‌బొల్లా దళాలు రమాత్‌డేవిడ్ ఎయిర్ ఫోర్స్‌ను తమ ప్రధాన లక్ష్యంగా చేసుకొన్నట్లు ఐడీఎఫ్ రేడియో వెల్లడించింది. మరోవైపు ఆ మిలిటెంట్ సంస్థ కూడా దీనిని ధ్రువీకరించింది. ఫాదీ-1, ఫాదీ-2 రాకెట్లను ప్రయోగించింది. ఈ దాడిలో ఎయిర్‌బేస్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.మరోవైపు లెబనాన్‌పై చేసిన దాడిలో ఇప్పటి వరకు 400 రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. మరోవైపు వెస్ట్‌బ్యాంక్‌లోని అరబ్ వార్తా ఛానెల్ అల్‌జజీరా ఆఫీస్‌ను తమ భూభాగంపై కొన్నాళ్లపాటు మూసివేయాలని ఇజ్రాయెల్ ఆదేశించింది. దీంతో దళాలు ఆ కార్యాలయాన్ని సీజ్‌చేశాయి.ఇప్పటికే హెజ్‌బొల్లా కీలక కమాండర్లను ఇజ్రాయెల్ మట్టుబెట్టిన విషయం తెలిసంది. రద్వాన్, అబ్బాస్ బ్రిగేడ్స్.. హెజ్‌బొల్లాలోని రెండు కీలక దళాలు.

# తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారు?



అని పవన్ కళ్యాణ్ అన్నారు.తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును వాడారని అధారాలు బయటకు వచ్చిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారుఈ మేరకు ఆయన ప్రాయశ్చిత్త దీక్షను ఆదివారం స్వీకరించారు. శ్రీవారి ప్రసాదంలో కల్తీ జరిగినందుకు గాను క్షమించాలని శ్రీవారిని కోరుతూ.. దీక్షను కొనసాగించనున్నారు. ఈ క్రమంలోనే ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ ను దేశంలోని ప్రతి భక్తుడు మహా ప్రసాదంగా భావిస్తారని పేర్కొన్నారు.ఈ వివాదంలో తమకు ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సంస్కరణల పేరుతో టీటీడీ పరిధిలో అనేక మార్పులను చేసిందని గుర్తు చేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పాలనలో 219 ఆలయాలను సైతం అపవిత్రం చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలోని టీటీడీ పాలక మండలిపై శ్వేతపత్రం విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు తిరుమల లడ్డూ వివాదంపై రాజకీయ లబ్ధి ఉందంటూ వైసీపీ ఆరోపిస్తోందని.. తప్పులు జరుగుతుంటే చేతులు కట్టుకొని కూర్చోలేం కదా అని పవన్ కౌంటర్ ఇచ్చారు.తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో భారీ అవినీతి జరిగిందనే ఆరోపణలు దేశ వ్యాప్తంగా దుమారం రేపుతున్న విషయం తెలిసిందే.లడ్డూ ప్రసాదంలో ఏకంగా జంతువుల కొవ్వును సైతం వినియోగించారని టీడీపీ ఆధారాలు చూపిస్తుంటే.. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏకంగా ప్రాయశ్చిత్త దీక్షకు సిద్ధమయ్యారు. తిరుమల క్షేత్రంలో జరిగిన అపవిత్రానికి క్షమించమని శ్రీవారిని కోరుకుంటూ 11 రోజుల పాటు ఈ దీక్షను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఈ రోజు నంబూరులోని శ్రీదశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవన్ ఈ దీక్ష స్వీకరించారు. ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్‌కు దీక్షాకంకణం కట్టి ఆశీర్వదించారు. ఈ రోజు (ఆదివారం) నుంచి ప్రారంభమవుతున్న ఈ దీక్ష 2వ తేదీ (పై వచ్చే బుధవారం) వరకు కొనసాగనుంది. దీక్ష తర్వాత పవన్ కళ్యాణ్ నేరుగా తిరుమల వెళ్లనున్నారు. కాగా.. ఈ విషయాన్ని శనివారమే ఆయన ట్విటర్ ద్వారా వెల్లడించారు.శ్రీవారి ప్రసాదం లడ్డూను గత పాలకులు అపవిత్రం చేశారంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆదివారం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో ఆయన ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదకొండు రోజుల పాటు దీక్ష కొనసాగించి పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు.దీక్ష చేపట్టిన తర్వాత ఆలయ ప్రాంగణంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఏ మతమైనా భక్తుల మనోభావాలు దెబ్బతినకూడదని చెప్పారు. ఏ మతంలో ఇలాంటి ఘటనలు జరిగినా తాము పోరాడతామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలను అపవిత్రం చేశారని, రథాలను తగలబెట్టారని ఆరోపించారు. రాముడి విగ్రహం తల తొలగిస్తే నాడు పోరాడిన విషయాన్ని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామన్నారు.

### పూజా విధానాలనే మార్చేశారు..

వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారి పూజా విధానాలనే మార్చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. 2019 నుంచి తిరుమలలో నాటి ప్రభుత్వం చాలా మార్పులు చేసిందన్నారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారని ఆరోపించారు. శ్రీవారి మహాప్రసాదంగా భావించే లడ్డూను కూడా కల్తీ చేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు.దోషులకు శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంత అపవిత్రం చేసినా మాట్లాడకుండా ఉండాలా అని ప్రశ్నించారు. వేదన కలిగినప్పుడు పోరాడతామని, ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఈ విషయంపై క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత ఘోరం జరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారని నిలదీశారు. తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

## ఉండవల్లిలోని సీఎం నివాసానికి వచ్చిన టీటీడీ అధికారులు, అర్చకులు

ఈవో శ్యామలరావు వచ్చారు. దేవాలయ సంప్రోక్షణకు సంబంధించిన వివరాలను ఈవో ముఖ్యమంత్రికి వివరించనున్నారు. అలాగే బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు రావాలని ఆహ్వానం అందించనున్నారు. అలాగే ప్రసాదంలో నెయ్యి కల్తీకి సంబంధించిన నివేదికను కూడా శ్యామలరావు చంద్రబాబుకు ఇస్తారు.కాగా తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం మహాశాంతి యాగాని నిర్వహించేందుకు టీటీడీ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలోని యాగ శాలలో అర్చకులు హోమం నిర్వహించనున్నారు. రేపటి రోజున రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో.. సోమవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహా శాంతి హోమాన్ని నిర్వహించనున్నారు. ముందుగా మహ శాంతి యాగం, వాస్తూ హోమం నిర్వహిస్తారు. చివరిగా పంచగవ్యాలతో సంప్రోక్షణ నిర్వహించనున్నారు. శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలకు ఆటంకం కలగకుండా ఒక్క రోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు.తిరుమల లడ్డూ లో కల్తీ నెయ్యి వాడకంపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. టీటీడీ ఈవో ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలిస్తోంది. జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత సంతరించు కోవడంతో కఠినంగా వ్యవహరించాలని కూటమి సర్కార్ నిర్ణయించింది. కోట్లాది మంది భక్తుల మనో భావాలతో ముడిపడిన



అంశం కావడంతో సీబీఐ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలుత సిట్, సీఐడీ, సీబీఐ విచారణల్లో ఏదో ఒకటి చేయించాలని అధికారులు భావించారు. అయితే లడ్డూ వివాదంపై కేంద్రం కూడా సీరియస్‌గా ఉండటంతో సీబీఐ విచారణకు సిఫార్సు చేస్తూ కేంద్రానికి లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రోజు రేపటిలోగా దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని ప్రభుత్వం కోరనుంది. భక్తుల మనోభావాలతో ముడిపడిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆచీతూచి అడుగులు వేస్తోంది.


## న్యూయార్క్ ఈవెంట్లో పాల్గొనడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నా

వాషింగ్టన్: మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని మోదీ అమెరికా వెళ్లారు. క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమం, డెలావేర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం న్యూయార్క్‌కు చేరుకున్నారు. ప్రధాని మోదీకి ప్రవాసులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ జరగనున్న కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్నానంటూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతో తీసుకున్న ఫొటోలను సైతం పోస్ట్ చేశారు.అమెరికాలోని న్యూయార్క్‌లో నేడు ‘మోదీఅండ్‌యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్’ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఈ ఈవెంట్‌కు ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి దాదాపు 14వేల మంది హాజరవనుండగా, పెద్దసంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు.

### బైడెన్‌కు బహుమతిగా వెండి రైలు నమూనా

అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. డెలావేర్‌లోని బైడెన్ నివాసంలో ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. ఇందులో భాగంగా జో బైడెన్‌కు మోదీ వెండితో చేసిన రైలు నమూనాను బహుమతిగా ఇచ్చారు. రైలు బండిపై దిల్లీ టు డెలావేర్ అని రాసి ఉంది. దీనిని మహారాష్ట్రకు చెందిన కళాకారులు తయారుచేసినట్టు తెలిపారు.అక్రమ రవాణా సహా వివిధ మార్గాల్లో భారత్ నుంచి తరలిపోయి అమెరికాను చేరిన కళాఖండాలు తిరిగి స్వదేశానికి చేరనున్నాయి. క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా భారత్‌కు చెందిన 297 పురాతన వస్తువులు తిరిగి ఇచ్చేందుకు భారత్- అమెరికాల మధ్య ఒప్పందం కుదిరింది.భారత్ నుంచి అమెరికాకు తరలిపోయిన 297 పురాతన వస్తువులు వెనక్కి అప్పగిస్తున్నందుకు అమెరికాకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం సాంస్కృతిక వస్తువుల అక్రమ రవాణా నిరోధించడాన్ని బలపరుస్తుందన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఇదిలా ఉండగా.. 2024 జులైలో దిల్లీలో జరిగిన 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో సాంస్కృతిక వస్తువులను తిరిగి రప్పించడంపై అమెరికా- భారత్‌ల మధ్య ఒప్పందం జరిగింది. భారత్ నుంచి యూఎస్‌కి కళాఖండాల అక్రమ రవాణాను నిరోధించడం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో నిబద్ధతను బలోపేతం చేయాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.ఇక, సాంస్కృతిక సంపద చోరీ, లూటీలను నివారించాలని, వలస పాలకులు కొల్లగొట్టిన పురాతన వస్తువులను ఆయా దేశాలకు తిరిగి అప్పగించాలని 1970లో యునెస్కో తీర్మానించింది. దీన్ని ఆసరాగా చేసుకొని భారత్ నుంచి తరలిపోయిన విలువైన వస్తువులను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారత ప్రభుత్వం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడాల నుంచి అనేక పురాతన వస్తువులను స్వదేశానికి తీసుకురాగలిగింది. ఇందులో భాగంగా అమెరికా ఇప్పటివరకు 578 పురాతన వస్తువులు అప్పగించింది. ఈ నేపథ్యంలో 2004-2013 మధ్య కాలంలో భారత్‌కు కేవలం ఒక్కటంటే ఒక్క వస్తువు మాత్రమే వెనక్కి వచ్చింది. కాగా.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం పురాతన వస్తువులు వెనక్కి రప్పించాలని ముమ్మరంగా కృషి చేసింది. ఈ క్రమంలోనే 2021లో మోదీ అమెరికా పర్యటన అనంతరం 157 పురాతన వస్తువులు వెనక్కి రాగా. 2023లో మరో 105 కళాఖండాలు తిరిగి వచ్చాయి.

## సింగరేణి కార్మికులకు ఇచ్చింది బోనస్ కాదు..బోగస్



కేటీఆర్ విమర్శించారు.కేసీఆర్ హయాంలో సింగరేణి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో లాభాల్లో వాటా 20 శాతానికి మించలేదని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సింగరేణి ప్రైవేటీకరణ ప్రక్రియను అడ్డుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు.“అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సింగరేణిలో రూ.1,060 కోట్ల లాభాలు తీసుకొచ్చాం. 2014-15లో 102 కోట్లకు పైగా కార్మికులకు ఇచ్చాం. 2018-19లో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయి. ఆ ఏడాది ఒక్కో కార్మికుడికి రూ.లక్ష ఇచ్చాం. 2014లో రూ.17 వేలు ఇస్తే.. పదేళ్లలో లాభాలు పెంచి 2023 నాటికి 1.60 లక్షలు అందజేశాం. ప్రభుత్వం శనివారం ప్రకటించింది దసరా బోనస్ కాదు.. బోగస్. దీంతో ఒక్కో కార్మికుడికి రూ.1.80 లక్షల నష్టం కలిగే పరిస్థితి వచ్చింది. దీనిపై సీఎం నేరుగా సమాధానం చెప్పాలి. డిప్యూటీ సీఎం రూ.4,701కోట్ల లాభాలు వచ్చాయని చెప్పారు. అందులో 33 శాతం వాటా (రూ.1,551కోట్లు) కార్మికులకు ఇచ్చామన్నారు. కార్మికుడికి 33 శాతం వాటా ఇస్తే ఒక్కొక్కరికి రూ.3.70లక్షల లాభం రావాలి. కానీ ప్రభుత్వం రూ.1.90లక్షలు మాత్రమే బోనస్‌గా ప్రకటించడాన్ని ఎలా చూడాలి? 16.2శాతం లాభాల్లో వాటాగా ఇస్తూ 33 శాతం అని మభ్యపెడుతున్నారు. సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్‌ను గెలిపించింది. వాళ్లకు మీరిచ్చే బహుమతి ఇదా? కేంద్రంలో ఉన్న భాజపా సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తోంది.. కాంగ్రెస్ దానికి సహకరిస్తోంది. కార్మికులకు భారాస అండగా ఉంటుంది.” అని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ లో పలు ఫైళ్లు నత్తనడకన నడుస్తున్నాయని ఇటీవల మీడియాలో వార్తలు వస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొందరు అధికారులు బిల్డింగ్, లేఅవుట్ అనుమతుల ఫైళ్లను నెలల తరబడి వారి దగ్గరే పెట్టుకోవడంతో పర్మిష్లన్ల జారీలో తీవ్ర జాప్యం ఏర్పడి ప్రభుత్వానికి వచ్చే ఆదాయంపై ప్రభావం చూపుతోందని కొందరు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా వివిధ అనుమతుల కోసం దరఖాస్తు ఫీజు పూర్తిగా చెల్లించినప్పటికీ నెలల తరబడి దరఖాస్తుదారులు ప్లానింగ్ విభాగం చుట్టూ తిరుగుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే అదే అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లంచావతారాలు చెలరేగుతున్నారని మండిపడ్డారు.కార్యాలయాల్లో కీలక ఫైళ్లు నత్తనడకన నడుస్తున్నాయని ఆరోపించారు. సాక్షాత్తూ సీఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్న మున్సిపల్ శాఖ పరిధిలోని హెచ్ఎండీఏ లో భారీ ఎత్తున పేరుకుపోతున్న ఫైళ్లు దేనికి సంకేతమో చెప్పాలన్నారు. ఎలాంటి కారణాలు లేకుండానే కొందరు అధికారులు ఫైళ్లను తమ వద్దే ఎందుకు తొక్కిపెడుతున్నారని ప్రశ్నించారు. ఆ కుట్ర వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. బిల్డింగ్ , లేఅవుట్ ) అనుమతుల్లో అవినీతిని నిరోధించేందుకు కేసీఆర్ ప్రభుత్వం టీఎస్ బీపాస్‌ను తీసుకొచ్చిందని తెలిపారు. అంతటి పారదర్శక విధానాన్ని కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కి నేడు విచ్చలవిడి అవినీతిని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. అమ్యామ్యాల కోసమే సామాన్య ప్రజలను కాంగ్రెస్ సర్కార్ ముప్పుతిప్పలు పెడుతోందని కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మంత్రి పొంగులేటి సవాల్‌ను కేటీఆర్ స్వీకరించారు. అమృత్ టెండర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ అడుగుదాం రావాలంటూ ప్రతి సవాల్ విసిరారు. దీంతో, రాష్ట్రంలో మరోసారి రాజకీయం రసవత్తరంగా మారింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తున్నాను. చిత్తశుద్ధి ఉంటే రండి.. హైకోర్టు సీజే దగ్గరకు పోదాం. అమృత్ టెండర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ అడుగుదాం. అక్రమాలు జరగలేదని తేలితే రాజకీయ సన్యాసం తీసుకుంటాను. లేదంటే సెంట్రల్ కమిషనర్ దగ్గరకు పోదాం. రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఊడగొట్టాలన్న ఆలోచన ఉన్నట్టుంది. రాజీనామా చేస్తానని పొంగులేటి ప్రగల్భాలు చేస్తున్నాడు. అమృత్ టెండర్లు రద్దు చేసి సిగ్గు తెచ్చుకోండి అంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ ఆరోపణలపై అంతకుముందు మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,888 కోట్ల టెండర్లు ఎవరు దక్కించుకున్నారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. టెండర్లు పిలిచినట్లు కేటీఆర్ నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం. నిరూపించలేకపోతే కేటీఆర్ రాజీనామా చేస్తారా? ఈ ప్రభుత్వం కేవలం రూ.3,516 కోట్ల పనులకే టెండర్లు పిలిచింది. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పేరు మీద రూ.39వేల కోట్ల ప్రజాధనం లూటీ చేశారు. ఆధారాలతో కూడిన విమర్శలు చేయాలి. ఖమ్మంలో నాపై పోటీ చేసిన ఉపేందర్‌రెడ్డి అల్లుడు సృజన్‌రెడ్డి ఒకటి దక్కించుకున్నారు. టెండర్లు వేయొద్దని ఏ కంపెనీని కూడా ప్రభుత్వంలోని పెద్దలు బెదిరించలేదు. మేం పిలిచిన రీ టెండర్లలో గతంకంటే రూ.54 కోట్లు తక్కువకే బిడ్లు వచ్చాయి అంటూ కామెంట్స్ చేశారు. ఇదే సమయంలో పోలింగ్ తేదీకి ఒక్కరోజు ముందే గత ప్రభుత్వం ఈ టెండర్లను కట్టబెట్టిందని గుర్తు చేశారు.

## మిత్రుడి కుటుంబాన్ని ఆదుకున్న స్నేహబంధం..





**వెల్దుర్తి సెప్టెంబర్ 22 (అఖండ భూమి) :** ఈనెల 9వ తారీఖున అకాల మరణం చెందిన శివరామిరెడ్డి కుటుంబాన్ని టెన్త్ క్లాస్ బ్యాచ్ శివరాం రెడ్డి కుటుంబాన్ని ఆదుకున్నారు. 1996 -1997 10వ తరగతి బ్యాచ్.. కీర్తిశేషులు. శివరామి రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేయడమైనది. ఈనెల సెప్టెంబర్ 9వ తారీకు అకాల మరణం చెందిన కీర్తిశేషులు శివరామిరెడ్డికి 1996 -1997 టెన్త్ క్లాస్ బ్యాచ్.చిన్ననాటి స్నేహితుడు మనలో ఒకడు దూరమైనాడని బాధగా ఉందని తెలిపారు. కాబట్టి ఆ కుటుంబానికి మనం అండగా ఉందామని స్నేహితులు అందరూ కలిసి రూ. 72000/- ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఖాజా, నాగరాజు, చిరంజీవి, అయ్యస్వామి, రహంతుల్లా మాధవస్వామి వెంకటేష్ శేషు చంద్రశేఖర్ శివకుమార్ రమణ వీరేశ్ మొదలగు వారు పాల్గొన్నారు

## శృంగవరం గ్రామంలో వైసిపికి ఎదురు దెబ్బ




**నాతవరం సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** నాతవరం మండలం శృంగవరం గ్రామానికి చెందిన కొందరు వైసీపీ కార్యకర్తలు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నర్సీపట్నం మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరినందున వారికి టిడిపి కండువా కప్పి రాజేష్ ఆహ్వానించారు. ఇదే గ్రామం నుండి గడిచిన ఎన్నికల ముందు వైసిపి నుండి టిడిపిలో చేరడం జరిగిందని చేరారని దీనివలన వైసిపికి ఎదురుదెబ్బని పలువురు వాపోతున్నారు.

## రైల్వే కాంట్రాక్టర్ల స్వార్థం... ప్రయాణికుల శాపం





**వెల్దుర్తి సెప్టెంబర్ 22 (అఖండ భూమి) :** మండల పరిధిలోని, గుంటిపల్లె, బింగి దొడ్డి మాదాపురం, వెల్దుర్తి, గ్రామాలలో రైల్వే బ్రిడ్జి క్రింద వర్షపు నీరు నిల్వ ఉండడంతో.. రైల్వే కాంట్రాక్టర్ల స్వార్థం.. ప్రయాణికులకు శాపంగా మారింది. రైల్వే బ్రిడ్జిల కింద వర్షపు నీటిని ఎత్తివేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నప్పటికీ వాటిని క్లీన్ చేసే పనిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు సమాచారం. ఏ గ్రామానికి వెళ్లాలన్న రైల్వే బ్రిడ్జి కింద నీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన చలనం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజా సంఘాలు సిపిఐ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటిని ఎత్తివేసి ప్రయాణికుల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలుపుతున్నారు.

## ఎన్.కె 24టీవీ ఆద్వర్యంలో ఓటు చైతన్యం పోస్టర్లు విడుదల




**బెల్లంపల్లి సెప్టెంబర్22(అఖండ భూమి):** ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు కీలకం అని రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటు తో సరైన నాయకున్ని ఎన్నుకోవాలని బీసీ సంఘం జిల్లా అద్యక్షురాలు సువర్ణ అన్నారు. ఎన్.కె 24 టీవి ఆద్వర్యంలో గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం మరియు ఓటు చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సామాజిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మహిళా బీసీ సంఘం జిల్లా అద్యక్షురాలు సువర్ణ, అడ్వకెట్ రాకేష్,నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు రాజం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం చదివి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం కోసం రాంటెంకి శ్రీనివాస్ సారథ్యంలో ఎన్.కె 24టీవి ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ఛానల్ ఆధ్వర్యం లో సమాజ హిత కార్యక్రమాలు చేసి మార్పు కొరకు తోటుపడాలని అన్నారు.ఈ సందర్భంగా పాంప్లేట్స్ విడుదల చేశారు.

### ముఖ్యమంత్రి సహాయనిధికి చెముడులంక

## నేతాజీ స్కూల్ రూ.30 వేలు విరాళం




**ఆలమూరు సెప్టెంబర్ 22 (అఖండభూమి):** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ స్కూల్ యాజమాన్యం విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.30 వేలు విరాళం ప్రకటించారు. ఈ మొత్తం చెక్కును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావుని కలిసి తుమ్మ శ్రీనివాస్ నేతాజీ స్కూల్ తరపున రూ.30 వేల చెక్కును అందజేసినారు. అనంతరం ఎమ్మెల్యే బండారు ను నేతాజీ స్కూల్ తరపున దుశ్శాలువా కప్పి, ఇండోర్ ప్లాంట్ ను అందజేసి ఘనంగా సన్మానించిన తుమ్మ శ్రీనివాస్. వరద బాధితులకు విరాళం అందజేసిన నేతాజీ స్కూల్ యాజమాన్యంను ఎమ్మెల్యే బండారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు మెర్ల గోపాల స్వామి, మాజీ ఎంపిటీసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి సత్యానందం, చొప్పెల్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకర కామరాజు, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోతే ఆలయానికి మరమ్మతులు..





**బూర్గంపహాడ్,సెప్టెంబర్ 22 (అఖండ భూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మోతి గడ్డ వీరన్న ఆలయం ఇటీవల కురిసిన వర్షాలకు వరద తాకిడి ఎక్కువగా ఉండటం వలన ప్రసిద్ధ పురాతన ఆలయం మోతగడ్డ వీరన్న ఆలయం అడుగుభాగాన మట్టి కోతకు గురిగై ప్రమాదం పొంచి ఉండటంతో కాంగ్రెస్ నేతలు గ్రామస్తులు ఎండోమెంట్ అధికారులు సంయుక్తంగా గుడి పరిసరాలను పరిశీలించి తగు చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు.సంబంధిత దేవాదాయ శాఖ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో గుడి ప్రాంతంలో కోతకు గురి అయిన ప్రాంతాన్ని మరమ్మతులు చేసి ఎటువంటి ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోనున్నట్లుగా తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వ తోనే అభివృద్ధి సంక్షేమం అన్న శాసనసభాపతి అయ్యన్న





**నాతవరం సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సెప్టెంబర్ 22 ఆదివారం మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ పతి అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపట్టామని మెగా డీఎస్సీ ద్వారా 1,6435 మందికి ఉద్యోగ కల్పన కల్పిస్తున్నామని, వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళ పెన్షన్ 4000 కి ఒకేసారి పెంచామని వికలాంగులకు 6000 నుండి 15 వేలు వరకు పెంచామని పింఛన్ల పంపిణీ వాలంటీర్లు లేకపోయినా ఒకేరోజు శత శాతం గ్రామ వార్డు సచివాలయ అధికారులు పంపిణీ చేయడం జరుగుతుందని, గడచిన సంవత్సరం దాన్యం కొనుగోలు రైతులకు నేటికీ డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే రైతులకు ఒక వెయ్యి 674 కోట్లు ఇచ్చామని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని పునరుద్ధరణ చేసామని అన్నా క్యాంటీన్ ను నర్సీపట్నంలో మరల ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే పేదవాడికి అన్నం పెడుతున్నామని, రాష్ట్రం లో 175 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, చెర్లోపాలెం గ్రామానికి 10 లక్షలు మంజూరు చేశామని, చెర్లోపాలెం గ్రామం లో సీసీ డ్రైన్లు నిర్మాణం కొరకు 6 కోట్ల 18 లక్షలు ఇచ్చామని. ఆరు లక్షలు గ్రాంట్ మంజూరు చేశామని దాని ద్వారా చెత్త పూడికలు వీధిలైట్లు నిర్మించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి నాతవరం మండలం ప్రత్యేక అధికారిని, నాతవరం తాసిల్దార్ ఎస్ ఎస్ శ్రీనివాస్ నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నర్సీపట్నం నియోజవర్గ ఇన్చార్జ్ రాజన్న వీర సూరి చంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబులు, మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణ, నేతల విజయ్ కుమార్, పారుపల్లి కొండబాబు, మాజీ ఎంపిటిసి అప్పిరెడ్డి మాణిక్యం, ఎన్డీఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. ఆదివారం మండలంలో మూలపేట పంచాయతీ మర్రి పాలెం లో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మేరకు ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే 3000 పెన్షన్ లను నాలుగువేల రూపాయలకు పెంచడం జరిగిందని వికలాంగులకు ఇచ్చే 4000 పెన్షన్ 6000కు పెంచి మొదటి తారీకునే ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా 16 3 47 ఉపాధ్యాయ పోస్టులకు మెగా డీఎస్సీ ప్రకటించడం జరిగింద ని ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా పేదవాడికి పట్టడం పెట్టాలని సంకల్పంతో అన్న క్యాంటీన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు ఇలా ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు కకా వికలమైన విజయవాడ ముంపు ప్రాంతాల కుటుంబాలను ఇప్పుడు ఎవరు ఆదుకోలేనంత విధంగా ఆదుకొని వారికి ఆర్థిక సహాయం ప్రకటించారని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యకర్తలు అందరూ కోటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ముందుగా ఎమ్మెల్సీ చిరంజీవి రావుకు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కిగ్రామంలో మహిళలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లు యం వి వి ప్రసాద్, బొర్రా నాగరాజు, కిల్లు రమేష్ నాయుడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు బొర్రా విజయ రాణి జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు గిట్లంగి పద్మ పాడేరు నియోజకవర్గం మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి కిలో పూర్ణచంద్రరావు ఏలూరు రత్నం మండల కార్యదర్శి రేగుల పుష్పలత బోనంగి సత్యవతి బుల్లి వెంకటేశ్వర్లు బుల్ సింగ్ సత్యనారాయణ కుర్రు రామ్మూర్తి జీకే విధి ఎంపీటీసీ బస్సులేట్ నాగమణి మేడిగోని సత్తిబాబు శ్రీరాములు చలపతి మాజీ సర్పంచ్ సాయికిరణ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (అఖండ భూమి):** భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్నటువంటి అక్షయ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు కొర్రాజుల గుట్ట స్కూల్లో( నన్నపనేని మోహన్ స్కూల్)10 వ తరగతి 1990-91 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు,ఈ యొక్క కార్యక్రమానికి తోటి విద్యార్థిని, విద్యార్థులు హైదరాబాద్,విజయవాడ,గుంటూరు,ఏలూరు, భీమవరం, ఖమ్మం,సుమారు వందమంది ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు.ఈ అపూర్వక కలయికను ఉద్దేశించి విద్యార్థినీ, విద్యార్థులు,చాలా సంతోషం గా ఉందని 33 సంవత్సరము తర్వాత కలవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థిని,విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని ఆనంద పరవశమై వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో చీకట్ల శరత్ బాబు,సిద్ధాంతపు వాసు, ఎర్రం శెట్టి పరశురాం,పంద సత్యానంద్, దేగల కిరణ్ కుమార్,కామెర్ల రవి, కటారి కృష్ణారావు,బర్ల ప్రభాకర్, కడాలి నాగరాజు,కుంచాల సదానందం, కిలిమి రామ్మోహన్ రెడ్డి, శ్రీపాద పావని,గోవ్వాల కనకదుర్గ, సత్య అనంతలక్ష్మి,నీలిమ, రాజ్యలక్ష్మి,సూర్య ప్రభ, స్వర్ణ లత,లలిత,కనక శ్రీ, సరస్వతి, పద్మజ,ఒగ్గు సంపత్ కుమారి,గంజి నాగ వెంకటలక్ష్మి,రామలక్ష్మి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య డివిజన్ మహాసభ

## అధ్యక్షుడిగా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు



**సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** ఆర్యవైశ్య డివిజన్ అధ్యక్షులుగా మా శెట్టి నాగేశ్వర్, జిల్లా కార్యదర్శిగా దుదుల్ల ప్రసాద్ ,కార్యవర్గ సభ్యులుగా తాటిపల్లి రమేష్, సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా పబ్బ యాదిగిరిని, జిల్లా అధ్యక్షుడిగా కుంచాల బాల కిషన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు స్వీకార కార్యక్రమం సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో ఉంటుందని జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ హాజరుకావాలని సభ్యులు కోరారు.

## మద్యంపై యుద్ధం ప్రకటించిన కిషన్ నగర్ గ్రామ యువకుడు



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం




**ప్రజాప్రతినిధి అఖండ భూమి సెప్టెంబర్ 22:** కిషన్ నగర్ లో బెల్ట్ షాపులకు చెక్ పెట్టడమే లక్ష్యంగా నిరసన కిషన్ నగర్ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు తన వంతుగా గ్రామస్థులను చైతన్య పరిచి మద్యానికి చెక్ పెట్టేందుకు కిషన్ నగర్ గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని గ్రామస్థులకు మనవి చేస్తూ టెంట్ వేసుకొని మద్యం పై యుద్ధాన్ని ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడు గ్రామస్థుడు. చూడాలి మరి బెల్ట్ షాప్ మద్యం సీన్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందో వేచి చూడాలి.

### సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్

## నుంచి సెక్రటరీ సురేష్ బహిష్కరణ

### సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసిన అసోసియేషన్ సభ్యులు



**సూర్యాపేట, సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** ది సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీగా కొనసాగుతున్న గుండు సురేష్ ను అసోసియేషన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గండు నరసింహ గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ సూర్యాపేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా గండు నరసింహ మాట్లాడుతూ సూర్యాపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీగా కొనసాగుతున్న గుండు సురేష్ తన నోటి దురుసు తనంతో మార్కెట్ ట్రేడర్స్, సి డబ్ల్యు సి మేనేజర్ తో ప్రవర్తించిన తీరు మూలంగా అసోసియేషన్కు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. అతని ప్రవర్తన మూలంగా లారీలకు లోడింగ్ లేక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సభ్యులమంతా కలసి సురేష్ ను అసోసియేషన్ నుంచి బహిష్కరిస్తు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి అనంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వీరస్వామి, జాయింట్ సెక్రటరీ అవిరే మల్లేష్, రాచకొండ రాములు, పిన్ని శ్రీను తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో కుక్కలు,కోతులతో బెంబేలెత్తుతున్న జనాలు.



**సెప్టెంబర్ 22 (అఖండభూమి) :**తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అనంతారం గ్రామంలో ఓ పక్క కుక్కలు మరోపక్క కోతులు..జనాలను బెంబేలెత్తిస్తున్నాయి.బజారుకు వెళ్దామంటే చిన్న పెద్ద,ముసలి ముతక తేడా లేకుండా కుక్కలు,కోతులు బజారులో స్వైర విహారం చేస్తూ దాడికి పాల్పడుతున్నాయి.గ్రామాల్లో కుక్కల కోతుల బెడద నుండి ప్రజానీకాన్ని కాపాడాలని విజ్ఞప్తులు వెలువెత్తుతున్నాయి. ఏది ఏమైనా వణ్య ప్రాణుల చట్టాన్ని విభేదిస్తూ,ముమ్మాటికి ప్రజల్లో దాడులు చేస్తూ భయ భ్రాంతుల గురి చేస్తున్న కోతి,కుక్కల బెడద నుండి కాపాడాలని అధికారులను ప్రజా ప్రతినిధులను పలుమార్లు వేడుకొనడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారు.


## విజయవంతమైన ఉచిత భోజనం మూడవ వారం




**నవాబ్ పేట్**

**మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట్ ప్రజా ప్రతినిధి అఖండ భూమి సెప్టెంబర్ 22:** ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే (అంగడి) ప్రజల కొరకు జె కె ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడవ వారం ఉచిత భోజనాలు విజయవంతంగా ముగిసాయి కార్యక్రమంలో నాతోపాటు జె కె ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ గారు . మాజీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు గారు. మండల సీనియర్ నాయకులు ట%శీ%కర నిరంజన్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి శ్రీకాంత్ చారి గారు దేవరకొండ రఘు. జోగు చందు పాల్గొన్నారు వి నరసింహ చారి జె కె ట్రస్ట్ చైర్మన్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల మార్కెట్ కమిటీ చైర్మన్

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మల్లెపాక కృష్ణ




**తిరుమలగిరి సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** తిరుమలగిరి మున్సిపాలిటీ మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని విలేకరుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షునిగా మల్లెపాక కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సీనియర్ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న పెద్ద తేడా ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా పత్రికా రంగాన్ని పాత్రికేయుల సమస్యలను ఎప్పటికప్పుడు సమన్వయం తో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్ కే చాంద్ పాషా,ప్రధాన కార్యదర్శిగా బానోతు రాములు నాయక్,కార్యదర్శిగా బాకి శ్రీనివాస్, కోశాధికారిగా లింగాల సురేష్,సహాయ కార్యదర్శులుగా కళాశ్రీ ప్రవీణ్,కొమ్ము ప్రవీణ్, కార్యనిర్వహణ కార్యదర్శిగా నెల్లుట్ల రాజు, గౌరవ అధ్యక్షులుగా బైరబోయిన వెంకటేశ్వర్లు,కందుకూరి లక్ష్మయ్య, చోల్లేటి రాములు, రెహమాన్ ఆలీ,నిమ్మల వీరన్న,సందీప్ కార్యవర్గ సభ్యులుగా మద్దెల మల్లేష్,గూడ నాగరాజు,క్రిష్ణ,మల్లేష్, పోరెళ్ల వెంకన్న,మహేష్ తదితరులు ఎన్నికయ్యారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.



**సూర్యాపేట సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులను ఆదుకోవాలని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజాన్ని చైతన్య పరచడంలో కళాకారులు ముందుంటారని ఇలాంటి కళాకారులకు ప్రస్తుతం ఆదరణ లేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాలకు నాటకాల పై ఆసక్తి పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నాటక కళాకారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. రాజకీయాలకతీతంగా కళాకారులకు ఇళ్ల స్థలాలు తో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలని, వృద్ధ కళాకారులకు పింఛన్ అందజేయాలని, జిల్లా కేంద్రంలో కళాకారుల భవనం నిర్మించాలని కోరారు. త్వరలో పట్టణ గ్రామ కమిటీలను అందరి సహకారంతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి సంగమేశ్వర ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు తాడూరు లింగయ్య, ఉపాధ్యక్షులు సా ముల మట్టారెడ్డి , బాసంపల్లి యాదగిరి, రాంబాబు, సహాయ కార్యదర్శి దాచేపల్లి లక్ష్మి, భోగాల సంజీవరెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి ధనియాకుల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ముల్కసునీత రెడ్డి, కోలపూడి వెంకయ్య ,పెద్ద కాశయ్య నాగలక్ష్మి కుందమల్ల, భార్గవ్ శర్మ కల్లూరి నాగయ్య పాల్గొన్నారు.

## పశు వైద్యుల నిర్లక్ష్యం మూగజీవాలకు శాపం..








**వెల్దుర్తి సెప్టెంబర్ 22 (అఖండ భూమి) :** పశు వైద్య అధికారుల నిర్లక్ష్యం మూగజీవాలకు శాపంగా మారింది. మండల పరిధిలోని శ్రీరంగాపురం మజర లక్ష్యం పల్లె గ్రామం నందు మూగజీవాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పశు వైద్య అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో.. రోగాల బారిన కొట్టుమిట్టాడుతున్న మూగజీవాలకు వైద్య సేవలు సక్రమంగా జరగడంలేదని గ్రామానికి చెందిన గొల్ల శేఖర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పశువైద్యాధికారులు పట్టించుకోకపోవడంతో మూగజీవాలు, పశువులు గొర్రెలు, మేకలు, కోళ్లు ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. మా గ్రామాన్ని సందర్శించి పశువులకు జీవాలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లక్ష్యం పల్లె గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## లడ్డు రాజకీయం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న చంద్రబాబు

### జూలై 23 రిపోర్టు వస్తే, ఇప్పుడు వరకు ఏం చేస్తున్నారు?

### జగన్ దిష్టిబొమ్మ అవగాహన లోపమే- ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 22:** హిందువులు పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు లో కల్తీ జరిగిందంటూ సీఎం చంద్రబాబు కొత్త ఆలోచనలు తెరపైకి తెచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. జూలై 9న లడ్డు శాంపిల్స్ పరీక్షకు పంపి, 23న రిజల్ట్ వస్తే ఇంతవరకు నిజనిర్ధారణ కమిటీ వేయకుండా ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఎంపీపీ ప్రశ్నించారు. 100 రోజుల్లో ఏమీ చేయలేని కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించడానికి లడ్డును తెరపైకి తెచ్చిందని అన్నారు. లడ్డును సాంప్రదాయబద్ధంగా ఒక ప్రణాళిక ప్రకారం తయారు చేస్తారని దానిలో బయట భక్తుల ప్రమేయం లేదని కూటమినేతలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. లడ్డులో అవినీతి జరిగితే టీటీడీ నుంచి రావాల్సిన ప్రెస్ నోట్, టిడిపి కార్యాలయం నుంచి రావడం ఏమిటని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. లడ్డులో జరిగిన అవినీతిపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేస్తూనే, దీనిపై అవగాహన లేని కొంతమంది కూటమి నేతలు జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాము తలుచుకుంటే మండలంలోని గ్రామ గ్రామంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని పిలుపునియ్యగలమని ఎంపీపీ బడుగు రమేష్ హెచ్చరించారు.

## అడ్డుగోల కట్టడం వల్ల అభివృద్ధి ఆగం
## బలమైన ప్రజా ఉద్యమం చేస్తే కచ్చితంగా ఆపించగలం

**తిరుమలగిరి సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** తిరుమలగిరి లోని తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేటబిజనగాం హైవే పైన ఏర్పాటు చేసే అండర్ పాస్ ను ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను పణంగా పెట్టైనా అడ్డుకుంటామని అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటి సభ్యులు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్ లో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారం చేసుకునే ఎంతోమంది జీవితాలు అండర్ పాస్ నిర్మించడం వల్ల అంధకారమైపోతాయని చెప్పారు. తిరుమలగిరి మండల కేంద్రంలో అడ్డుగోడ కడితే అభివృద్ధి ఆగమవుతుందన్నారు. వలిగొండ నుండి తిరుమలగిరి మీదుగా తొర్రూర్ వరకు నేషనల్ హైవే పనులు సాగుతున్నాయని, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఇప్పుడిప్పుడే వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో తెలంగాణ చౌరస్తాలోని హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయడంతో పాత గ్రామానికి ఎక్స్ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లుగా ఉంటుందని తెలిపారు. సూర్యాపేటబిజనగాం, వలిగొండబితొర్రూర్ రోడ్డు కు ఇరు ప్రక్కల ఎంతోమంది చిరు వ్యాపారులు చిన్న చిన్న షాపులు, రోడ్డు పక్కన తోపుడు బండ్లు, బట్టి కొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారని, అండర్ పాస్ తో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని, చిరు వ్యాపారుల సుమారు 500 కుటుంబాలు, ఆయా షాపులలో పనిచేసే మందితో కలిపి 1000 కుటుంబాలు వీధిన పడతాయని తెలిపారు. తిరుమలగిరి అభివృద్ధికి అడ్డుకట్ట వేయకుండా ఉండాలని ఇంతకుముందే అఖిలపక్షం ఆధ్వర్యంలో హైవే రోడ్డు నిర్మాణం అధికారులకు విన్నవించి నిరసనలు తెలిపిన పట్టించుకోకపోవడంతో 23వ తేదీన అఖిలపక్ష%శీ% ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతున్నామని చెప్పారు. అండర్ పాస్ కాకుండా, తెలంగాణ చౌరస్తాలో రోడ్డు నిర్మాణం చేసి సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు



చేయాలని, లేకుంటే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి వెళ్లాలని ప్రజల అభిప్రాయం కూడా అదే ఉందని చెప్పారు. ప్రజాభి ప్రాయం సేకరించి ప్రజలకు అనుగుణమైన రీతిలో ప్రభుత్వం పనులు చేయాలని తెలిపారు. ఎంతోమంది చిరు వ్యాపారుల జీవితాలు అంధకారం చేసే విధంగా రోడ్డు అండర్ పాస్ నిర్మాణం చేయడం వలన చిరు వ్యాపారుల జీవనాధారం పోతుందని ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధపడతామని అండర్ పాస్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వాలు వ్యతిరేకంగా పనులు చేయవద్దని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అభిప్రాయం మేరకు అండర్ పాస్ లేకుండా బైపాస్ రోడ్డును తీసుకుని, లేదా ఈ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసి వెళ్లాలని కోరారు. అదేవిధంగా మున్సిపాలిటీ ప్రజలంతా పార్టీలకతీతంగా ముక్త కంఠం తో బలమైన ప్రజా ఉద్యమం చేస్తే కచ్చితంగా అండర్ పాస్ నిర్మాణాన్ని ఆపించగలమన్నారు. ఈ సమస్య ఒక్కరి సమస్య కాదని తిరుమలగిరి మండల సమస్య, మన ఊరి సమస్య అని దీనికి ప్రజలందరూ భాగస్వాములై కదిలి సమిష్టిగా ఉండి కచ్చితంగా ఎదుర్కోవాలన్నారు.ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, మూల రవీందర్ రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, ఎస్. కొండల్ రెడ్డి, కందుకూరి సోమన్న, రాంబాబు, భాస్కర్, మధు, నాని, కందుకూరి ప్రవీణ్, అనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సేవలను మరింత విస్తరిస్తాం

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత**
**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిరోధించాలి**
**బాలాజీ కన్వెన్షన్ హాల్లో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట 8వ సర్వసభ్య సమావేశం**
**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 22 (అఖండభూమి) :** సమాజ సేవలో గ్రీన్ క్లబ్ సేవలను మరింత విస్తరిస్తామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముప్పారపు నరేందర్, తోట కిరణ్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట 8వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తేనే ముందు తరాలకు భవిష్యత్ బాగుంటుందని అన్నారు.పెరుగుతున్న కాలుష్యానికి విరుగుడు పచ్చదనాన్ని పెంచడమేనని పేర్కొన్నారు.వాతావరణ




సమతుల్యతను కాపాడాలన్నారు.పుడమికి, పర్యావరణానికి ఎంతో హాని చేసే సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చేతి సంచులను, త్వరగా ప్రకృతిలో కలిసిపోయే వస్తువులనే వినియోగించాలని అన్నారు.పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక దినాలలో మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. వేడుకలలో డిస్పోసల్ ప్లేట్స్, గ్లాసులకు బదులు స్టీల్ ప్లేట్స్ గ్లాసులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.విద్యార్థి దశనుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పలువురు సభ్యులు భవిష్యత్తు కార్యచరణపై సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్, పీఆర్ట గండూరి కృపాకర్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, వ్యాపారవేత్త ముప్పారపు నాగేశ్వరరావు, రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, చల్లా లక్ష్మీకాంత్, హీరో షోరూం అధినేత రాచర్ల కమలాకర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రవణ్, రిటైర్డ్ లెక్చరర్ పోతుగంటి లక్ష్మీనారాయణ, యోగా గురువు చాడపాపిరెడ్డి, భాస్కరాచారి, కక్కిరేణి చంద్రశేఖర్ , పబ్బతి వేణుమాధవ్, కొత్త మల్లికార్జున్, గుండా ఉపేందర్, తికుళ్ళ సాయిరెడ్డి, నరేందుని విద్యాసాగర్ రావు, కందిమల్ల రమేష్, దారం శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, మాడిశెట్టి శ్రీనివాస్ ,కర్నాటి నాగేశ్వరరావు, బాలకృష్ణ, చలపతిరావు,శ్రీదేవి, పద్మ, హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.

## అరగంట పాటు నీటిలో ముంచేసి ఉంచినా ఏం కాదు కొత్త స్మార్ట్ ఫోన్ ఈ రోజే కొనేయండి

మన దేశీయ మార్కెట్లో వివో స్మార్ట్ ఫోన్లకు మంచి డిమాండే ఉంది. స్టైలిష్ లుక్, మంచి కెమెరా క్వాలిటీతో వచ్చే ఈ ఫోన్లపై వినియోగదారుల నుంచి మంచి ఫీడ్ బ్యాకే ఉంది.ఈ క్రమంలో వివో నుంచి ఇటీవల టీ సిరీస్ లో కొత్త ఫోన్ విడుదలైంది. దీనిపేరు వివో టీ3 అల్ట్రా. ఈ ఫోన్ వినియోగదారులు కొనుగోలు చేసేందుకు అందుబాటులోకి వస్తోంది. దీనిలో మీడియా టెక్ డెమెన్సిటీ 9200 ప్లస్ చిప్ సెట్ తో వస్తోంది. 5,500ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంటుంది. 50ఎంపీ ప్రైమరీ కెమెరా ఫొటో గ్రఫీ ప్రియులను ఆకర్షిస్తుంది. దీని ధర, ఫీచర్లు, ప్రారంభ ఆఫర్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**స్టైలిష్ డిజైన్..**


వివో టీ3 అల్ట్రా 5జీ ఫోన్. ఇది సొగసైన, మన్నికైన డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఐపీ68 రేటింగ్ తో నీరు, ధూళి నిరోధకతతో వస్తుంది. ఈ ఫోన్ 30 నిమిషాల పాటు 1.5 మీటర్ల వరకు నీటిలో మునిగిపోయినా ఏం కాదు. స్లిమ్ ప్రొఫైల్‌ను కలిగి ఉంటుంది. శక్తివంతమైన విజువల్స్ కోసం వంపు తిరిగిన 1.5కే అమోల్డ్ డిస్ప్లేను కలిగి ఉంటుంది. రెండు కలర్ ఆప్షన్స్ ఫ్రాస్ట్ గ్రీన్, లూనార్ గ్రే లలో అందుబాటులో ఉంటుంది. ఇది ఆండ్రాయిడ్ 14 ఆధారంగా ఫన్ టచ్ ఓఎస్ 14పై నడుస్తుంది. 3 సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్‌డేట్‌లు, 4 సంవత్సరాల సెక్యూరిటీ ప్యాచ్‌లను అందిస్తోంది.

**లభ్యత, ప్రారంభ ఆఫర్లు..**

వివో టీ3 అల్ట్రా 5జీ ఫోన్ ఈ రోజు(22 సెప్టెంబర్) నుంచి కొనుగోలు దారులకు అందుబాటులోకి వస్తోంది. సాయంత్రం ఏడు గంటలకు ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్, వివిధ రిటైల్ భాగస్వాముల ద్వారా కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. 8జీబీ ం 128జీబీ వేరియంట్ ధర రూ. 31,999 కాగా, 8జీబీం 256జీబీ మోడల్ ధర రూ. 33,999గా ఉంది. 12జీబీ ం 256జీబీ వేరియంట్ రూ. 35,999కి అందుబాటులో ఉంటుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వినియోగదారులు రూ. 3,000 ఫ్లాట్ తగ్గింపును ఆస్వాదించవచ్చు. దీని ప్రభావవంతమైన ధరలను సంబంధిత వేరియంట్ల కోసం రూ. 28,999, రూ. 30,999, రూ. 32,999కి తగ్గించవచ్చు.

**ప్రధాన స్పెసిఫికేషన్స్..**

వివో టీ3 అల్ట్రా 5జీ ఫోన్లో మీడియా టెక్ డైమెన్సిటీ 9200 ప్లస్ ప్రాసెసర్ ఆధారంగా పనిచేస్తుంది.120హెర్జ్ రిఫ్రెష్ రేట్, 4500 



నిట్స్ గరిష్ట బ్రైట్ నెస్ తో 1.5కే అమోల్డ్ డిస్ప్లేను కలిగి ఉంటుంది. ప్రకాశవంతమైన సూర్యకాంతిలో కూడా అద్భుతమైన విజువల్స్‌ను అందిస్తుంది. స్పష్టమైన ఫొటోల కోసం ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన ఫ్లాగ్‌షిప్ 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 సెన్సార్, 120 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూతో 8ఎంపీ వైడ్ యాంగిల్ లెన్స్ ఉంటాయి. ఏఐ ఫేషియల్ ఫీచర్ తో కూడిన 50ఎంపీ ఫ్రంట్ కెమెరా మెరుగైన సెల్ఫీలను అందిస్తుంది. 80వాట్ల ఫ్లాష్ ఛార్జ్‌తో కూడిన భారీ 5,500ఎంఏహెచ్ బ్యాటరీని కలిగి ఉంటుంది.

## బంగారం ఫ్రీగా కావాలా ఈ నాలుగు ప్రదేశాలకు వెళ్లాలి కాకపోతే

బంగారం అంటే ఇష్టపడనివారు ఉండరు. రకరకాల ఆభరణాల తయారీలో ఉపయోగిస్తారు. డబ్బుతో సమానమైన విలువ ఉంటుంది కాబట్టి ఏ సమయంలోనైనా తమను ఆదుకుంటుందని అందరూ భావిస్తారు.అందుకే ఏ మాత్రం అవకాశం దొరికినా, ఆర్థిక పరిస్థితి మెరుగు పడినా ఎంతో కొంత పసిడి కొనాలని భావించేవారు చాలా మందే ఉంటారు. ఇంకొందరు గోల్డ్ కలిగి ఉండటం సమాజంలో తమ స్టేటస్ సింబల్‌గా భావిస్తారు. ప్రజల్లో ఫుల్ డిమాండ్ ఉంది కాబట్టే బంగారం ధర రోజు రోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎప్పుడైనా ధరలు తగ్గాయన్న వార్తలు క్యూరియాసిటీని పెంచుతుంటాయి. అలాంటిది ఎక్కడైనా ఫ్రీగా లభిస్తుంది అని తెలిస్తే.. ఆ ఉత్సాహమే వేరు. అలాంటి న్యూస్ ఒకటి ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది.అక్కడ ఉచితంగానే బంగారం దొరుకుతుందని ఎవరైనా చెప్తే నమ్మాలనిపించదు. కానీ నిజమే అంటున్నారు కొందరు నిపుణులు. ప్రపంచ వ్యాప్తంగా నాలుగుచోట్ల గోల్డ్ ఫ్రీగా లభిస్తుందట. కాగా ఇందులో రెండు ప్రదేశాలు మన దేశంలోనే ఉన్నాయి. ముడి బంగారం గనుల ద్వారా వెలికి తీస్తారని తెలిసిందే. లోహాన్ని తీసి ప్రాసెస్ చేసిన తర్వాత అది నిజమైన గోల్డ్‌గా భావిస్తుంటారు. అయితే కెనడాలోని కిలోడైక్ నది కూడా బంగారు లోహాలకు నిలయంగా చెప్తుంటారు. ఈ నదిలో, దాని చుట్టు పక్కల తవ్వకాలు జరపడంవల్ల బంగారం ఫ్రీగా లభిస్తుందని, దీంతో చాలా మంది ఉపాధి పొందుతారని నిపుణులు చెప్తున్నారు. అలాగే యునైటెడ్ స్టేట్స్‌లో మిస్సోరి నదిలోని ఇసుకలో కూడా వజ్రపు రాళ్లు, బంగారు రేణువులు లభిస్తుంటాయి. స్థానికులు వీటిని సేకరించి అమ్ముకోవడం ద్వారా జీవనం సాగిస్తుంటారు.ఇక ఇండియా విషయానికి వస్తే ఇక్కడ కూడా ఫ్రీగా బంగారం దొరికే రెండు నదులు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇందులో ఒకటి స్వర్ణరేఖ నది కాగా, రెండవది దానికి ఉపనది అయిన కర్కారీ నది. స్వర్ణరేఖ నది జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల గుండా ప్రవహిస్తుంది. ఈ రెండు నదులు కూడా





ప్రవహిస్తున్నప్పుడు వాటి తీరం వెంబడి ఇసుకలో ముడి బంగారు రేణువులు దొరుకుతాయని, లోపల తొవ్వినా బంగారం లభిస్తుందని చెప్తారు. కాకపోతే ఈ ప్రదేశాల్లో లభించేది పూర్తిగా నిజమైన బంగారం కాదు. తర్వాత దానిని ప్రాసెస్ చేయాల్సి ఉంటుందట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుండగా.. ప్రజలు క్యూరియాసిటీతో రియాక్ట్ అవుతున్నారు.

## బొగ్గు గనిలో భారీ పేలుడు 30 మంది మృతి పలువురికి గాయాలు



తూర్పు ఇరాన్ లోని బొగ్గు గనిలో మీథేన్ గ్యాస్ లీకై భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 30 మంది మరణించగా, మరో 17 మంది గాయపడినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 535 మైళ్ల దూరంలో ఉన్న తబాస్ బొగ్గు గనిలో శనివారం అర్థరాత్రి ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అధికారులు అత్యవసర సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపినట్లు తెలిపారు.శనివారం రాత్రి పేలుడు సంభవించిన సమయంలో దాదాపు 70 మంది అక్కడ పనిచేస్తున్నారని వెల్లడించారు. చమురు ఉత్పత్తి చేసే ఇరాన్‌లో అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇరాన్ సంవత్సరానికి 3.5 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగిస్తుంది.

### దర్యాప్తునకు ఆదేశం

శనివారం రాత్రి అకస్మాత్తుగా గ్యాస్ లీక్ పేలుడు సంభవించిందని అక్కడి మీడియా తెలిపింది. పేలుడు నేపథ్యంలో గాయపడిన 28 మందిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని స్టేట్ టీవీ తెలిపింది. గనిలో చిక్కుకున్న మరికొంత మందిని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోసం న్యూయార్క్ వెళ్లడానికి సిద్ధమైన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ చిక్కుకున్న వారిని రక్షించడానికి, వారి కుటుంబాలకు సహాయం చేయడానికి అన్ని ప్రయత్నాలను చేయాలని ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

### గతంలో కూడా

ఇరాన్ మైనింగ్ పరిశ్రమకు ఇది మొదటి విపత్తు కాదని చెప్పవచ్చు. ఎందుకంటే 2013లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన మైనింగ్ ప్రమాదాల్లో పదకొండు మంది కార్మికులు మరణించారు. 2009లో పలు ఘటనల్లో 20 మంది కార్మికులు చనిపోయారు. 2017లో బొగ్గు గని పేలుడులో 42 మంది మృతి చెందారు. ఈ మరణాలు తరచుగా జరుగుతుండటం పట్ల అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన భద్రతా ప్రమాణాలు, మైనింగ్ ప్రాంతాలలో అత్యవసర సేవలు లేకపోవడం వల్లనే ఇలా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరుతున్నారు. అనేక ఏళ్లుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని అంటున్నారు.

## పీఎస్‌లో వైఎస్ జగన్‌పై ఫిర్యాదు



తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినియోగించినట్లు నిర్థారణ కావడంతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హైకోర్టు న్యాయవాది కె.కరుణ్ సాగర్ వెల్లడించారు. గత టీటీడీ పాలక మండలి చైర్మన్‌తోపాటు సభ్యులపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో న్యాయవాది కె.కరుణ్ సాగర్ మాట్లాడుతూ.. ఆ దేవదేవుడి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినిగియోగించినట్లు నివేదికలు స్పష్టం చేయడంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు తెలిపారు.ఇది ఒక విధంగా హిందువుల మనోభావాల మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇది గత ప్రభుత్వ కుట్రలో ఒక భాగమన్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదంగా అందించే లడ్డూ దైవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. పవిత్రతోపాటు నాణ్యతలో తిరుమల లడ్డూ ప్రపంచ ప్రసిద్ధి పొందిందని కరుణ్ సాగర్ గుర్తు చేశారు.తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని తాను అత్యంత గౌరవిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి శతాబ్దాల ఘన చరిత్ర ఉందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం లేకుండా స్వామి వారి దర్శనం అసంపూర్తిగా ఉంటుందని పోలీసులకు చేసిన ఫిర్యాదులో న్యాయవాది కరుణ్ సాగర్ పేర్కొన్నారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కోవ్వు వాడినట్లు ఎన్‌డీడీబీ నిర్ధారించడంతో హిందు సేన సమితి అధ్యక్షుడు సూర్జిత్ సింగ్ యాదవ్ స్పందించారు. ఈ అంశంపై శనివారం సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇదే అంశంపై విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు రామ్ సింగ్ సైతం స్పందించారు. ఈ అంశంపై వెంటనే విచారణ జరిపాలన్నారు. అందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మీకు ఈ సమస్యలు ఉన్నాయా అయితే గ్రీన్ టీ అస్సలు తాగొద్దు



ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్తుంటారు. మంచి ఆహారం, వ్యాయామం చేస్తూ పుష్టిగా ఉండాలని అంటుంటారు. అందుకే చాలా మంది తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు గ్రీన్ టీ తాగుతుంటారు. గ్రీన్ టీలో అద్భుత గుణాలు ఉండడం వల్ల దాన్ని తాగేందుకు ఆరోగ్య ప్రియులు ఇష్టపడుతుంటారు. అయితే గ్రీన్ టీ ఎక్కువ మ్నోతాదులో సేవించడం మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకే దాన్ని తాగాలని చెప్తున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఊబకాయం ఉన్నవారు అతిగా తాగొద్దు..

ఈ రోజుల్లో చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఈ సమస్య వేధిస్తోంది. అయితే అధిక బరువు నుంచి బయటపడేందుకు చాలా మంది గ్రీన్ టీ తాగుతారు. దీన్ని సేవించడం ద్వారా త్వరగా బరువు తగ్గుతామని వారు భావిస్తారు. అందుకు ఈ పానీయాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే ఇలాంటి వారు రోజుకు రెండుకు మించి ఎక్కువ కప్పులు తాగితే అనర్థమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బరువు నిదానంగా తగ్గేందుకు ప్రయత్నించాలని, గ్రీన్ టీ అతిగా తాగితే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

### కాలేయ సమస్యలు తలెత్తే ప్రమాదం..

గ్రీన్ టీలో అద్భుత గుణాల వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, చక్కెర వ్యాధి అదుపులో ఉంటుందని చాలా మంది భావిస్తారు. అలాగే శరీరంలోని చెడు కొవ్వును ఇది తగ్గిస్తుందని నమ్ముతుంటారు. దీన్ని వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి కదా అని అతిగా తాగితే మాత్రం ప్రమాదమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గ్రీన్ టీ విపరీతంగా సేవిస్తే లివర్ సమస్యలు వస్తాయని చెప్తున్నారు. గ్రీన్ టీలో ఉండే కాటెచిన్స్ ముఖ్యంగా ఎపిగల్లో కాటెచిన్ గాలెట్ కాలేయాన్ని ప్రభావితం చేస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇంతకు ముందే కాలేయ సమస్యలు ఉన్నవారు అస్సలు ఏమాత్రం ఈ పానీయాన్ని సేవించడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇలాంటి వారు పొరపాటున కూడా తాగొద్దని హెచ్చరిస్తున్నారు. ఇతర ఆరోగ్య సమస్యలతో బాధుపడుతున్న వారు సైతం డాక్టర్లను సంప్రదించిన తర్వాతే తాగాలని సూచిస్తున్నారు.ఆరోగ్యం కోసం చాలా మంది ప్రత్యేకమైన డైట్ ఫాలో అవుతారు. అలాగే వ్యాయామాలూ చేస్తుంటారు. అయితే ఏది చేసినా మితంగానే చేయాలని నిపుణులు చెప్తున్నారు. లేకుంటే ఆరోగ్యానికి బదులు అనారోగ్య సమస్యలు తలెత్తి మ్నోత్తానికే తేడా కొట్టే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

## కోడిగుడ్లు అధికంగా తినే వారికి హెచ్చరిక ఈ విషయాలు తెలుసుకోకపోతే అంతే



ఇంటర్నెట్ డెస్క్: కోడిగుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. అవి మన శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్లు అందించి పుష్టిగా ఉండేందుకు దోహదపడతాయి. ప్రభుత్వాలు కూడా రోజుకు ఒక గుడ్డు తినాలంటూ పెద్దఎత్తున ప్రచారాలు సైతం చేస్తున్నాయి. గుడ్లు తినడం ద్వారా మన శరీరానికి తగినంత ప్రోటీన్ అందుతుంది. అయితే కోడిగుడ్లు మంచిది కదా అని అతిగా తింటే మాత్రం తిప్పలు తప్పవని డైటీషియన్లు హెచ్చరిస్తున్నారు. మన అనారోగ్య సమస్యలు, చేసే పనులను బట్టి తగినన్ని మాత్రమే తినాలని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..

సాధారణంగా ఒక పూర్తి గుడ్డును తింటే మన శరీరానికి 13గ్రాముల ప్రోటీన్ అందుతుంది. అలాగే తెల్లసొన మాత్రమే తింటే 6గ్రాముల ప్రోటీన్ అందుతుంది. దీని ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు లభించమే కాకుండా, అనేక వ్యాధుల బారి నుంచి రక్షించబడతాం. అయితే వీటిని అధికంగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదని వైద్యులు చెప్తున్నారు. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి వారానికి కేవలం ఏడు నుంచి పది గుడ్లు తినొచ్చని, అంతకు మించి తినొద్దని చెప్తున్నారు.

శారీరక శ్రమ చేసే వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..

ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు ఒక గుడ్డు తింటే సరిపోతుంది. అయితే ఇదే సూత్రం వ్యాయామం చేసేవారు, అథ్లెట్‌లకు వర్తించదు. వారు ఎక్కువగా శారీరక శ్రమ చేస్తారు కాబట్టి సాధారణ వ్యక్తుల కంటే వారికి పోషకాహారం అధికంగా అవసరం అవుతుంది. అలాంటి వారు రోజుకు నాలుగు నుంచి ఐదు గుడ్లు వరకూ తినొచ్చని వైద్యులు చెప్తున్నారు. కోడిగుడ్డు మన శరీరంలోని మంచి కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తుంది. అలాగని ఇష్టం వచ్చినన్ని గుడ్లు తినకూడదని చెప్తున్నారు.

# చౌరవ చూపండి

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించండి మోదీని కోరిన అమెరికా అధ్యక్షుడు బైడెన్**

**భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై ఇరువురు నేతల ద్వైపాక్షిక చర్చలు ఇండో-పసిఫిక్ రీజియన్‌పైనా..**

**భారత్-అమెరికా బంధం దృఢమైనది: బైడెన్ రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించాలని మోదీని కోరిన బైడెన్**



రెండేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాల్సిన అవసరం ఉందని, దీనికి భారత్ చౌరవ చూపాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కోరారు. మోదీ-బైడెన్ మధ్య శనివారం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా.. ఇరువురు నేతలు పలు అంశాలపై మాట్లాడారు. బైడెన్ తన స్వస్థలం విల్మింగ్టన్(వాషింగ్టన్‌కు 170 కిలోమీటర్ల దూరం)లో క్వాడ్ నాయకుల భేటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం ఫిలడెల్ఫియా చేరుకున్న భారత ప్రధాని మోదీకి.. భారతీయ-అమెరికన్ల నుంచి ఘన స్వాగతం లభించింది. అక్కడి నుంచి ఆయన నేరుగా విల్మింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆయనను ఆప్యాయంగా కౌగిలించుకుని, ఆహ్వానించారు. విల్మింగ్టన్‌లో క్వాడ్ నేతల సమావేశానికి ముందు.. మోదీ-బైడెన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని గురించి బైడెన్ ప్రస్తావించారు. యుద్ధాన్ని నిలువరించే అంశంపై భారత్ చౌరవ తీసుకోవాలని ఆయన మోదీని కోరారు.ప్రధాని మోదీ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో తన ఇటీవలి భేటీ గురించి బైడెన్‌కు వివరించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో చైనా చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించారని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ వెల్లడించారు. ఇరువురు నేతలు భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. భారత్ కొనుగోలు చేయనున్న 31 ప్రిడేటర్ డ్రోన్లపైనా ఒప్పందాలు కుదిరినట్లు సమాచారం. అంతరిక్ష రంగంలో సహకారం.. ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు.మోదీ కూడా తమ ద్వైపాక్షిక చర్చలు భారత పౌరులు, ప్రపంచ మేలు కోసం ఉద్దేశించినవని ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిగినట్లు తెలిపారు. కాగా.. ఆదివారం ఉదయం మోదీ న్యూయార్క్ చేరుకుంటారు. అక్కడ లాంగ్ ఐలాండ్‌లో 'మోదీ అండ్ యూఎస్' పేరుతో భారతీయ అమెరికన్లు నాసౌ వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమానికి 14 వేల మంది హాజరవుతారని అంచనా. మోదీ తన అమెరికా పర్యటనలో భాగంగా సోమవారం ఐరాస సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పలు అమెరికా సంస్థలు, కంపెనీలకు సీఈవోలుగా ఉన్న భారత సంతతి అమెరికన్లతో ఆయన సమావేశమై.. కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్ల రంగంపై చర్చించే అవకాశాలున్నాయి.

## మోదీ టార్గెట్‌గా కేజ్రీవాల్ భారీ వ్యూహం..



**బీజేపీపై వ్యతిరేకత నేపథ్యంలో..**

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత కేజ్రీవాల్ దేశ రాజకీయాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. సీఎం పదవికి రాజీనామా తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏర్పాటుచేసిన జనతా అదాలత్‌లో తొలిసారి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాత రోజులను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ ప్రజల మధ్య ఉండటం సంతోషంగా ఉందన్నారు. 2011 జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం చేపట్టిన ఉద్యమాన్ని గుర్తుచేసుకున్నారు. స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద అవినీతి వ్యతిరేక ఉద్యమం ఏప్రిల్ 4, 2011న జంతర్ మంతర్‌లోనే ప్రారంభమైందన్నారు. అప్పటి ప్రభుత్వం అహంకారంతో తమ మాట వినలేదని, ఎన్నికల్లో చూపిస్తామంటూ సవాల్ విసిరారని తెలిపారు. తాము ఎన్నికల్లో పోటీ చేసి ఢిల్లీలో తొలిసారి ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్నికల్లో నిజాయితీగా పోరాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పదేళ్లుగా నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ తమపైమ కుట్ర పన్ని పార్టీ నేతలను జైల్లో పెట్టించారని ఆరోపించారు.గర్భాశయ క్యాన్సర్ విషయంలో ప్రధాని మోదీ కీలక ప్రకటన.

### మోదీ టార్గెట్‌గా..

అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగం చూస్తే ఆయన ప్రధాని మోదీని టార్గెట్ చేశారనే విషయం స్పష్టమవుతోంది. తనపై ప్రధాని మోదీ కుట్ర చేశారని చెప్పడం దీనిలో భాగంగానే చూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ద్వారా దేశ రాజకీయాల్లోనూ తన సత్తా చాటేందుకు కేజ్రీవాల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనికోసమే సీఎం పదవికి రాజీనామా చేశారనే చర్చ జరుగుతోంది. సీఎంగా ఉంటే ప్రభుత్వ నిర్వహణలో బిజీగా ఉండాల్సి వస్తోంది. పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడానికి తక్కువ సమయం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఎంగా రాజీనామా చేస్తే పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయించడంతో పాటు.. ప్రజల్లో ఎక్కువగా ఉండొచ్చనే ఆలోచనతోనే కేజ్రీవాల్ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఆయన పాదయాత్రను నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ ఎన్నికల తర్వాత దేశ వ్యాప్తంగా కేజ్రీవాల్ ఓ భారీ యాత్రను చేపట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ వైఫల్యాలను లేవనెత్తడంతో పాటు.. బీజేపీ వ్యతిరేకులను ఐక్యం చేసేందుకు కేజ్రీవాల్ ఓ భారీ వ్యూహం రూపొందించారనే చర్చ జరుగుతోంది. జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సభను తొలి అడుగుగా పేర్కొంటున్నారు.నూతన వైమానిక దళాధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్.

### బీజేపీపై వ్యతిరేకత నేపథ్యంలో..

దేశ వ్యాప్తంగా బీజేపీపై వ్యతిరేకత పెరుగుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. ఆప్‌ను దేశ వ్యాప్తంగా మరింత బలంగా విస్తరించాలనే ప్లాన్‌లో కేజ్రీవాల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆప్ బలపడితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి దేశ వ్యాప్తంగా పోటీచేసినా.. పొత్తులో భాగంగా ఎక్కువ సీట్లు దక్కించుకోవచ్చనే ఆలోచనలో ఆప్ కన్వీనర్ ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఎలాంటి వ్యూహంతో ముందుకెళ్లబోతున్నారనేది త్వరలోనే క్లారిటీ రానుంది.

## 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్ ఏం చేయబోతున్నారు





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. తనతో పాటు 20 మంది పార్టీ ఎమ్మెల్యేలు, పలువురు కీలక నేతలను కూడా కేటీఆర్ తీసుకెళ్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వీరంతా హస్తినకు బయల్దేరి వెళ్లనున్నారు. కేటీఆర్ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి వెళ్తున్నారు సరే.. మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలు ఎందుకు..? ఢిల్లీ వేదికగా ఏం చేయబోతున్నారు..? అనేదానిపై పార్టీ శ్రేణుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏదైనా కీలక పరిణామం ఏమైనా జరుగుతుందా..? లేకుంటే మరేమైనా ఉంటుందా..? అని గులాబీ నేతలు గుసగుసలాడుకుంటున్న పరిస్థితి.దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (%మీజ ఖుజత్ష్ఘు%) ఇరుక్కుని.. అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, రౌస్ అవెన్యూ కోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ అన్ని చోట్లా ఎదురు దెబ్బలే తగిలాయి. మరోవైపు.. చెల్లిని జైలు నుంచి బయటికి తీసుకురావడానికి కేటీఆర్ చేయని ప్రయత్నం లేదు. అయినప్పటికీ ఏదీ వర్కవుట్ కావట్లేదు. ఆగస్టు-27న సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన బృందంతో ఢిల్లీకి పయనమవుతున్నారు. ఈసారి తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది బీఆర్ఎస్. ఎందుకంటే లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాలకు బెయిల్ రావడంతో.. గులాబీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. కాగా.. జులై-01న కవితకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించగా.. సుప్రీంకోర్టు తలుపు తట్టారు కవిత. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆగస్టు-27వ తేదీకి తుది తీర్పు వాయిదా వేయడం జరిగింది. కచ్చితంగా కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ ఆశిస్తోంది.

### కేటీఆర్ ఏం చేయబోతున్నారు..?

కవితకు బెయిల్ రాని పక్షంలో ఎమ్మెల్యేలతో కలిసి.. కేటీఆర్ ఢిల్లీ వేదికగా ధర్నా చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందుకే తనతో పాటు 20 మంది ఎమ్మెల్యేలను హస్తినకు తీసుకెళు_న్నారని చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. లిక్కర్ స్కామ్ కేసులో పలువురు అప్రూవర్లుగా మారగా.. మరికొందరికి బెయిల్ వచ్చింది. కవిత మాత్రం మార్చి-15న అరెస్టయ్యి నాటి నుంచీ తీహార్ జైల్లోనే ఉన్నారు. రేపు ఒకవేళ బెయిల్ రాని పక్షంలో.. అందరికీ బెయిల్ ఇచ్చి.. కవితకు మాత్రమే ఎందుకు ఇవ్వట్లేదు..? ఎందుకీ వైఖరి..? అని సీబీఐ, ఈడీ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నాకు దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు.. కవిత అనారోగ్యం కూడా ఉండటంతో బెయిల్ ఇవ్వొచ్చని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి చూస్తే.. ఢిల్లీ వేదికగా అటు బెయిల్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా కీలక పరిణామమే జరగబోతోందని మాత్రం చెప్పుకోవచ్చు.

## తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం మళ్లీ టీడీపీలోకి కీలక నేత!

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తెలుగుదేశం పుట్టి, పెరిగిన గడ్డ తెలంగాణ కావడంతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అధికారంలోకి రావడమే నెక్స్ట్ టార్గెట్‌గా సీబీఎన్ దూసుకెళ్తున్నారు..! ఈ క్రమంలోనే ప్రతి 15 రోజులకోసారి ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నేతలు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓ వైపు పార్టీ బలోపేతానికి వ్యూహ రచన చేస్తూనే.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియట్లేదు కానీ.. తాజాగా ఓ సీనియర్ నేత, మాజీ మంత్రి సైకిలెక్కడానికి సర్వం సిద్ధం చేసుకున్నారనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో గట్టిగా నడుస్తోంది.

### ఇదిగో.. ఈయనే!

టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్న సీనియర్ మరెవరో కాదండోయ్ బాబు మోహన్ (%ధ్రువఎబ వీశీష్ణుఅ%). సినిమాల్లో, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. అభిమానులు, అనుచరుల కోరిక మేరకు మళ్లీ యాక్టివ్ కావాలని.. అది కూడా తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన తెలుగుదేశంలో చేరి సత్తా చూపించడానికి సిద్ధమవుతున్నారట. ఈ క్రమంలోనే ఆదివారం నాడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేసిన నారా చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినప్పుడు, టీడీపీలో ఉన్నప్పుడున్న రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకుని ఆయన చాలా ఎమోషనల్ అయ్యారట. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బాబు సమక్షంలోనే పసుపు కండువా కప్పుకుంటారని తెలియవచ్చింది. అధినేత ఈసారి ట్రస్ట్ భవన్‌కు వచ్చే సమయానికి పార్టీలో చేరికకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారనే చర్చ కూడా నడుస్తోంది. ఇదే విషయాన్ని బాబు మోహన్ అనుచరులు, వీరాభిమానులు సైతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. ఇదే జరిగితే ఊహించని పరిణామమే.

### టీడీపీతోనే మొదలై..!


ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరోలులో జన్మించిన బాబు మోహన్.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే సినిమాలపై ఉన్న ఆసక్తితో రాజీనామా చేసి హైదరాబాద్‌కు వచ్చేశారు. 'ఈప్రశ్నకు బదులేదీ'లో తొలిసారి నటించి ఔరా అనిపించారు. ఆ తర్వాత 'మామగారు' చిత్రంలో యాచకుడి పాత్రలో హాస్యనటుడిగా నటించి మెప్పించి.. మంచి పేరు, గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.. వరుస అవకాశాలతో స్టార్ కమెడియన్ అయ్యారు. చిన్నప్పట్నుంచీ నందమూరి తారకరామారావు (%చీ=%)కు వీరాభిమాని అయిన బాబు మోహన్.. టీడీపీతో రాజకీయ అరంగేట్రం చేశారు. తొలిసారి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అంతేకాదు.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కూడా పదవి దక్కించుకున్నారు. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసిన దామోదర్ రాజనర్సింహా చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పుడున్న రాజకీయ పరిస్థితుల రీత్యా.. టీడీపీకి గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014లో ఇదే ఆందోల్ నుంచి పోటీచేసి రాజనర్సింహాపై 3,291 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

### అటు తిరిగి.. ఇటు తిరిగి!

2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకపోయే సరికి కారు దిగేసి కాషాయ పార్టీలో చేరిపోయారు. బీజేపీ తరఫున ఆందోల్ నుంచి పోటీచేసి బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. మూడో స్థానానికి అది కూడా 2,404 ఓట్లకే పరిమితం కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత బీజేపీ హైకమాండ్‌తో పడకపోవడం, 2023 ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో 2023 ఫిబ్రవరి-07న పార్టీకి రాజీనామా చేసి.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. మార్చి-04న కేఏపాల్ సమక్షంలో ప్రజాశాంతి పార్టీలో చేరారు. కొద్దిరోజులు పార్టీ తరఫున హడావుడి చేసిన బాబు మోహన్ ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయి.. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ప్రత్యక్షమయ్యారు. చూశారుగా.. అటు టీడీపీతో మొదలై బీఆర్ఎస్, బీజేపీ, ప్రజాశాంతి పార్టీల మీదుగా తిరిగి తెలుగుదేశంలోకే వచ్చి చేరుకోబోతున్నారన్న మాట. ఒకవేళ ఈ చేరిక నిజమైతే ఈయనకు ఏమైనా కీలక పదవి దక్కే అవకాశం ఉందా..? లేదా అనేది చూడాలి మరి.








# క్లీన్ ఎనర్జీ రూపకల్పనకు అడుగులు

### కార్బన్ ఎమిషన్‌తో శుద్ధ ఇంధన తయారీకి పరిశోధనలు
### ఐఐసీటీ వేదికగా దేశంలోనే తొలి పరిశోధన మేథోమథన సదస్సు




పర్యావరణానికి ప్రాణ సంకటంగా మారుతున్న కర్బన ఉద్గారాలను శుద్ధ ఇంధన వనరులుగా తీర్చిదిద్దాలంటూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ) వేదికగా జరిగిన జాతీయ స్థాయి మేథోమథన సదస్సుతో తొలి అడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా కాలుష్య కారకాలను సహజ సిద్ధమైన, పర్యావరణహితమైన ఇంధన వనరులుగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే బీహెచ్‌ఈఎల్ వంటి సంస్థతో ఐఐసీటీ గాలిలో ఉండే కర్బన ఉద్గారాలతో స్వచ్ఛమైన ఇంధనాలను తయారు చేయడంపై కసరత్తు చేస్తోంది. దీని కోసం ఇరు సంస్థల మధ్య కీలక ఒప్పందం చేసుకుని కృషి చేయనున్నాయి. పెరుగుతున్న ఇంధన వనరుల వినియోగం నేపథ్యంలో, పర్యావరణానికి హాని చేయని ఇంధనాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆధునాతన సాంకేతికతను డెవలప్ చేయడంలో మూడ్రోజుల పాటు నిర్వహించిన మేథోమథన సదస్సు ఎంతోగానో తోడ్పడుతుందని ఐఐసీటీ వర్గాలు పేర్కొన్నాయి.

**పీల్చే గాలి కలుషితమవుతున్న తరుణం..**

పీల్చే గాలి కలుషితమైపోతున్న తరుణంలో వాతావరణంలోని కాలుష్య కారకాలను ఇంధన వనరులుగా మార్చుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. స్వచ్ఛమైన ఆక్సిజన్ కంటే గాలిలో పరిమితికి మించి పోతున్న కర్బన ఉద్గారాల నిర్మూలన, నియంత్రణ, పునర్వినియోగం వంటివి అత్యంత కీలకంగా మారాయి. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని వాతావరణంలో టన్నుల కొద్ది చేరుతున్న కర్బన ఉద్గారాలను పునర్వినియోగంలోకి తీసుకువచ్చేలా పరిశోధనలను విస్తృతం చేయడంలో ఐఐసీటీ కీలక పాత్రను పోషించింది. దేశంలోని కెమికల్ రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి క్యాటలిస్ ఫర్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సైస్టెనబిలిటీ(సీఈఈఎస్-24) ద్వారా మూడ్రోజుల సదస్సును ఇటీవల నిర్వహించారు. దాదాపు దేశంలోని 28 ప్రధాన పరిశోధన, ప్రముఖ విద్యా సంస్థలు, ఇంధన సంస్థలతో కలిసి ప్రత్యేక చర్చా వేదికను ఏర్పాటు చేసింది.

# న్యూయార్క్ చేరుకున్న ప్రధాని మోదీ ఐరాస కాంక్లేవ్‌లో కీలక ప్రసంగం




ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. శనివారం నుంచి మూడు రోజులపాటు ఆయన పర్యటన కొనసాగనుంది. పర్యటనలో భాగంగా ఇవాళ ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు. శనివారం డెలావేర్‌లో జరిగిన 'క్యాన్సర్ మూన్‌షాట్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ న్యూయార్క్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి ప్రవాసులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ జరిగిన కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రధాని పాల్గొన్నారు. న్యూయార్క్‌లో 'మోదీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి దాదాపు 14 వేల మంది హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు పాల్గొన్నారు. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

**బైడెన్‌కు బహుమతి**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. శనివారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. డెలావేర్‌లోని బైడెన్ నివాసంలో ఇద్దరు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జో బైడెన్‌కు మోదీ వెండితో చేసిన రైలు నమూనాను బహుమతిగా ఇచ్చారు. ఆ రైలు నమూనాపై ఢిల్లీ టు డెలావేర్ అని రాసి ఉంది. దాన్ని మహారాష్ట్రకు చెందిన కళాకారులు తయారుచేశారు.

# మీరే అని గ్యారెంటీ ఏంటి



ఒకప్పుడు పర్సు సూట్‌కేస్ లాంటివి పోతాయేమోనని ఎప్పటికప్పుడు చెక్ చేసుకునే వాళ్లం. ఇప్పుడు? ఎప్పటికప్పుడు జేబు చెక్ చేసుకుంటున్నాం.. ఫోన్ ఉందో? లేదో? అని. ఇంతలా స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన వస్తువులా మారిపోయింది. అందుకే స్మార్ట్‌ఫోన్ సెక్యూరిటీ విషయంలో తయారీ సంస్థలు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నాయి. ఓఎస్‌లో అందుకు తగిన స్మార్ట్ ఫీచర్లను జోడిస్తున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న 15 వెర్షన్‌లోనూ ఫోన్ సెక్యూరిటీకి ఆండ్రాయిడ్ పెద్దపీట వేసింది. 'ఐడెంటిటీ చెక్' ఫీచర్‌ని పరిచయం చేయనుంది. ఐఓఎస్‌లో ఉన్న 'స్టోలెన్ డివైస్ ప్రొటెక్షన్' లాంటిదే ఈ ఫీచర్. ఇది ఓ నిఘా వ్యవస్థలా పని చేస్తుంది. వినియోగదారులు ఫోన్‌ని రోజూ ఏయే లొకేషన్స్‌లో వాడుతున్నారు? ఏయే అవసరాలకు ఉపయోగిస్తున్నారు? ఏ వేళల్లో ఎక్కువగా యూజ్ చేస్తున్నారు? లాంటి అనేక విషయాల్ని నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఎప్పుడైనా అనుకోకుండా ఫోన్ ఏదైనా కొత్త లొకేషన్‌ని డిటెక్ట్ చేస్తే.. తక్షణం అలర్ట్ అవుతుంది. వెంటనే యూజర్ ఎవరనేది తెలుసుకునేందుకు ఫోన్ లాక్ చేస్తుంది. యూజర్ బయోమెట్రిక్ లేదా ఫేస్ డిటెక్షన్‌ని అడుగుతుంది. వచ్చిన ఇన్‌పుట్‌ని ప్రాసెస్ చేసి యూజర్ వెరిఫికేషన్ చేశాకే.. ఫోన్ అన్‌లాక్ అవుతుంది. ఇదెంత స్ట్రాంగ్‌గా పని చేస్తుందంటే.. పిన్ నెంబర్ ఎంటర్ చేశాక కూడా.. 'ఐడెంటిటీ చెక్' తర్వాతే అన్‌లాక్ అవుతుంది. దీంతో ఎవరైనా ఫోన్ దొంగిలిస్తే.. డేటా ఎవరి కంటా పడకుండా జాగ్రత్త పడొచ్చు అన్నమాట. మరో విషయం ఏంటంటే.. కొత్త వెర్షన్ ఆండ్రాయిడ్ 15లో కస్టమైజేషన్‌కు అధిక ప్రాధాన్యమిస్తూ ఫీచర్లను అందుబాటులోకి తెస్తున్నారట. దీంతో యూజర్లు వారివారి అవసరాలకు తగినట్టుగా ఓఎస్‌లో మార్పులు చేసుకోవచ్చు.

### డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే
# ఈ ఫుడ్ ఐటమ్స్ తప్పక తీసుకోవాల్సిందే




ప్రతి ఏడాది జనం భారీ సంఖ్యలో డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**1. కొబ్బరి నీళ్లు**

డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. బొప్పడి ఆకుల రసం**

బొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి బొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ బొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు**

మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్**


డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు**

వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి. రోజూ ఉదయాన్నే లేత వేపాకులు తినడం ద్వారా ప్రయోజనం ఉంటుంది.

# మీ శాఖ యూజ్‌లెస్

### కరెంట్ కట్‌పై ఎక్స్ వేదికగా మండిపడ్డ వినియోగదారుడు
### గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఫిర్యాదులొస్తున్నా..
### పట్టించుకోకపోవడంతో ట్వీట్
### అర్ధరాత్రి పునరుద్ధరణ పనులు పర్యవేక్షించిన సీఎండీ



'సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో 4 గంటలుగా కరెంటు లేదు. వర్షం ఆగి ఇప్పటికే 2 గంటలైంది. విద్యుత్ తీగలు దెబ్బతినడానికి భారీ గాలులు కూడా లేవు. అయినా.. సరఫరా గంటల తరబడి ఎందుకు నిలిచిపోయింది' ఇదీ సుమన్ మిత్ర అనే విద్యుత్ వినియోగదారుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డికి, టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థకు చేసిన ట్వీట్. 'ట్విట్టర్ వేదికగా 2 గంటల నుంచి పవర్ కట్‌కు సంబంధించి వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా మీరు చాలా కూల్‌గా సమాధానం ఇస్తున్నారంటే.. మీ శాఖ యూజ్‌లెస్ అనుకోవాలి'.. అంటూ ఘాటుగా మరో ట్వీట్‌ను రాత్రి 1.28 గంటల సమయంలో పెట్టాడు. ఇలాంటి ఫిర్యాదులు ఒక్కరి నుంచే కాదు.. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాల నుంచి వందలాది మంది కరెంటు లేక గంటల తరబడి ఇబ్బందులు పడ్డామంటూ.. ట్విట్టర్‌లో పేర్కొన్నారు. గురువారం కురిసిన భారీ వర్షానికి గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా చాలా చోట్ల గంటల తరబడి నిలిచిపోయింది. రాత్రి 10 నుంచి 12 గంటల వరకు వర్షం కురిసింది. ఆ తర్వాత రాత్రి 2-3 గంటల దాకా సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో నగరవాసులు అసహనం వ్యక్తం చేశారు.


**కొమ్మలు తీగలపై పడ్డాయి:** సీఎండీ ముషారఫ్ ఫరూఖీ శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి అక్కడక్కడ కొన్ని చోట్ల చెట్లు, వాటి కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు, స్తంభాలపై పడటంతో కొద్దిసేపు కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది. క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉన్న సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టి సరఫరాను సాధారణ స్థితికి తెచ్చారు. నేను స్వయంగా అర్ధరాత్రి క్షేత్ర స్థాయిలో పర్యటించి పునరుద్ధరణ చర్యలు పర్యవేక్షించా. బంజారాహిల్స్, బైరామల్‌గూడ, బండ్లగూడ, కిస్మత్‌పూర్, తార్నాక, లంగర్‌హౌజ్ ప్రాంతాల్లో చెట్లు కూలి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. గాలికి ఇతర వస్తువులు లైన్ల మీద పడటం.. ఇన్సులేటర్స్ ఫెయిల్ అవ్వడం వంటి కారణాలతో 19 ఫీడర్లు బ్రేక్ డౌన్ అయ్యాయి.

**9910 మెగావాట్లు**

డిస్కం పరిధిలో రికార్డు స్థాయిలో శుక్రవారం ఉదయం 10 గంటల 35 నిమిషాలకు 9910 మెగావాట్ల విద్యుత్ డిమాండు నమోదైందని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. కాగా, భారీగా వర్షాలు పడటం, నీటి లభ్యత పెరగడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండటంతో వ్యవసాయ రంగంలో డిమాండు భారీగా పెరుగుతున్నదని, 10వేల మెగావాట్లను కూడా దాటే అవకాశమున్నదని అధికారులు వెల్లడించారు.

### సీఎం సొంత వ్యవహారంగా ట్రిపుల్
# ఆర్ గోప్యంగా దక్షిణ భాగం అలైన్‌మెంట్

### ఎంపిక చేసిన వారికే సమావేశాల్లో ఎంట్రీ!
### సలహాదారులు, కన్సల్టెంట్లు, ఐఏఎస్‌లకే ప్రవేశం
### ఇంజినీర్ల సైడ్‌లైన్.. ఆర్అండ్‌బీకి సమాచారమే లేదు
### రహస్య మంతనాలపై సర్వత్రా సందేహాలు






ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం డిజైన్ల తయారీలో ప్రభుత్వ వైఖరి ఆది నుంచి సందేహాలకు తావిస్తున్నది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ రూపకల్పన ముఖ్యమంత్రితోపాటు ఆయన ఎంపికచేసుకున్న కొద్దిమంది సలహాదారులు, కన్సల్టెంట్ల మధ్య, ఓ క్లోజ్డ్ రూమ్‌లో జరగడం అనుమానాలకు తావిస్తున్నది. ప్రజా ప్రయోజనాల కోసమే చేపడుతున్నట్లు చెబుతున్న ఈ ప్రాజెక్టులో సంబంధిత విభాగం అధికారులకే చోటు కల్పించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ముఖ్యమంత్రి సొంత వ్యవహారంలా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్లు, భవనాల నిర్మాణానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే ఆర్అండ్‌బీ శాఖను ట్రిపుల్ ఆర్ డిజైన్ల తయారీలో ప్రభుత్వం పూర్తిగా దూరం పెట్టింది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై ముఖ్యమంత్రి వద్ద నిర్వహించే సమావేశాలకు ఒకరిద్దరు ప్రభుత్వ సలహాదారులు, మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు, కన్సల్టెంటు ఏజెన్సీ ప్రతినిధులు తప్ప ఇతరులకు ప్రవేశం లేకుండా చేశారు. ఇటీవల జరిగిన సమావేశానికి ఆర్అండ్‌బీ ఇంజినీరింగు అధికారులు వెళ్లినప్పటికీ వారిని బయటనే ఉంచారు. వారికి కనీసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌కు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వలేదు. ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ కమిషనర్‌ను మాత్రమే సమావేశానికి అనుమతించారు. రోడ్లు, భవనాల నిర్మాణం కోసమే ఏర్పాటు చేసుకున్న ఈ శాఖపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి బహుషా చరిత్రలో ఎన్నడూ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంజినీర్లు డిజైన్లు సిద్ధంచేస్తే, ఈఎన్‌సీ లేక చీఫ్ ఇంజినీర్ హోదాలో ఉండే అధికారి వాటిని ప్రభుత్వ పెద్దలకు వివరించడం ఆనవాయితీ. కానీ ఇక్కడ ఇందుకు పూర్తి భిన్నంగా జరిగింది. కన్సల్టెంట్లు తాము రూపొందించిన అలైన్‌మెంట్‌ను ప్రభుత్వ సలహాదారుల సమక్షంలో సీఎంకు వివరించారు. మనం సొంత ఇంటి నిర్మాణం కోసం నియమించుకున్న ఇంజినీర్లకు ఎలాగైతే సూచనలు చేస్తామో.. అదే ధంగా సీఎం కన్సల్టింగ్ ఏజెన్సీకి సూచనలు చేస్తున్నారని, ఎక్కడా ఆర్అండ్‌బీ ఇంజినీర్లను భాగస్వాములను చేయడంలేదని చెప్తున్నారు. దీంతో ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారమా.. లేక ముఖ్యమంత్రి సొంత వ్యవహారమా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం పాటిస్తున్న ఈ గోప్యత అనేక సందేహాలకు తావిస్తున్నది. దీని వెనుక పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలకు బలం చేకూరుతున్నది.


**ఔటర్‌ను జ్ఞప్తికి తెస్తున్న ట్రిపుల్ ఆర్**

ప్రస్తుతం ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి గతంలో ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా జరిగిన అక్రమాలను జ్ఞప్తికి తెస్తున్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఔటర్ రింగురోడ్డు.. పెద్దల ప్రయోజనాల కోసం అష్టవంకరలు తిరిగిన విషయం ఇంకా చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఇందులో పెద్ద సంఖ్యలో రైతులు నష్టపోగా, భూములు కొనుగోలు చేసుకున్న పెద్దలు మాత్రం రాత్రికి రాత్రే వందల కోట్లకు పడగలెత్తారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్‌ను తమ అనుయాయుల రియల్ ఎస్టేట్ దందా కోసం ఓ గొప్ప అవకాశంగా మలుచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంకా అనేక మార్పులు, చేర్పులు జరగాల్సి ఉందని సాక్షాత్తూ అధికారవర్గాలే చెప్తున్నాయి. అది ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదని, ప్రభుత్వ ఆలోచనలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు బేరేజు వేసుకొని అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కమిటీ నివేదిక ఇస్తుందని, అనంతరం మార్పులు చే ర్పులు చేసి అలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇస్తారని అంటున్నారు. అలైన్‌మెంట్ విషయంలో ప్రభు త్వం ఇస్తున్న లీకులతో రైతులు ఆందోళనలో ఉండగా, రియల్టర్లు మాత్రం అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

**మమ్మల్ని రానివ్వకపోవడం మంచి పరిణామం**

తమను ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులో భాగస్వాములను చేయకపోవడమే మంచిదని కొందరు ఆర్అండ్‌బీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం చెప్తున్న విధంగా చేసుకుంటూపోతే ప్రజలనుంచి వ్యతిరేకత రావడమే కాకుండా భవిష్యత్తులో తమ ఉద్యోగాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. అలైన్‌మెంట్‌కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియా ద్వారానే తమకు తెలిసిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో కూడా ఎవరున్నారో తమకు సమాచారం లేదని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అలైన్‌మెంట్‌ను ఖరారుచేసి తమకు ఏదైనా టాస్క్ అప్పగిస్తే దాన్ని పూర్తిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు.

# ఆరోగ్యానికి ఆహార హారం ప్రతి ఒక్కరూ వీటిగురించి తెలుసుకోవాల్సిందే



నాగరికత అన్నది వందల ఏండ్ల సుదీర్ఘకాలంలో ఏర్పడుతుంది. అందులో ఆహారం ఓ సంప్రదాయంగా భాగమైపోతుంది. ఆ ప్రాంతపు వాతావరణం, పంటలు, వ్యక్తుల శరీర తత్వం, జీవనశైలి ఇలా ఆ సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగానే ఆహారపు అలవాట్లు ఏర్పడతాయి. భారతీయుల విషయంలోనూ అదే జరిగింది. ఆహారాన్ని ఆకలి తీర్చే సాధనంగానే కాకుండా ఆరోగ్యాన్ని అందించి, ఆయుష్షును పెంచే ఔషధంగా పెద్దలు భావించేవారు. కానీ రుచి కోసమో, సౌలభ్యం కోసమో, వైవిధ్యం కోసమో అంగడిలో ఆహారం వైపు అడుగులు వేయడం మొదలైనప్పటి నుంచి మన అలవాట్లు మారాయి. ఆహారం ఓ ఫ్యాషన్‌గా, జిహ్వను సంతృప్తి పరిచే వ్యసనంగా, అప్పటికప్పుడు దొరికే ఉత్పత్తిగా మారిపోయింది. ఫలితం మధుమేహం తదితర దీర్ఘకాలిక జబ్బులకు భారత్ ప్రపంచ రాజధానిగా మారుతున్నది. దీని నుంచి బయట పడేందుకు ప్రముఖ ఆహార సంస్థలు కొన్ని ఆహార మార్గదర్శకాలను జారీ చేశాయి. అవి ఆరోగ్యం కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసినవే. ఒకప్పుడు భారతీయ ఆహారంలో నియమం ఉండేది. పదార్థాలు, సమయాల విషయంలో పరిమితులు ఉండేవి. ఆహారాన్ని ఒక శాస్త్రంగా గౌరవించిన రోజులవి. కాలం మారింది. నచ్చినది తినడమే ఇప్పుడు పద్ధతిగా మారిపోయింది. ఎక్కడ తింటున్నాం, ఏం తింటున్నామన్నది ప్రామాణికత లేని విషయం అయిపోయింది. అవసరాన్ని బట్టి బయట తినడంలో తప్పు లేదు. కొన్ని సందర్భాల్లో తప్పదు కూడా! కానీ ఎప్పుడైతే ప్రపంచీకరణ మొదలైందో మనం తినే ఆహారంలో రంగు, రుచి, వాసన తప్ప లోపల ఇంకేం ఉంటాయో పట్టించుకోని స్థితి ప్రారంభమైంది. ఆహారం ఓ ఔషధం అని కళ్లకద్దుకునే స్థాయి నుంచి అది విషమని తెలిసినా లొట్టలేసుకుని తినే పరిస్థితి ఏర్పడింది. అసలే భారతీయుల జన్యువులు మధుమేహానికీ, గుండె సమస్యలకి త్వరగా లొంగిపోతాయని నివేదికలు చెబుతున్నాయి. వాటిని దూరం చేసుకునే శారీరక శ్రమ ఎలాగూ మనం చేయడం లేదు. కనీసం తీసుకునే ఆహారమైనా సరిగా ఉంటోందా అంటే, అదీ లేదు. దీంతో మధుమేహం, ఊబకాయం, రక్తపోటు, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు ఇంటింటా కనిపిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాద ఘంటికలే! ఒకసారి ఆగి, మన ఆహారపు అలవాట్లను, పొరపాట్లను బేరీజు వేసుకోవాల్సిన సమయమే! అందుకే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ తో కలిసి ప్రత్యేకంగా భారతీయుల కోసం కొన్ని డైటరీ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. 1998లోనే వీటిని రూపొందించినప్పటికీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, ఈమధ్యనే తన సూచనలు ప్రకటించింది. వాటి సారాంశమిదే! సరైన ఆహారం తీసుకోకపోవడం ఒకవైపు పోషకాహార లోపానికీ, మరోవైపు ఊబకాయానికీ దారితీస్తున్నది. చక్కెర, కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం ఇందుకు ఓ ముఖ్య కారణం. ఆకర్షణీయమైన ప్రకటనలు, అందుబాటు ధరలతో ఈ తరహా ఉత్పత్తులు పోషకాహారం కంటే తేలికగా, చవకగా లభించేస్తున్నాయి. ఇవి పిల్లల, పెద్దల ఆరోగ్యం మీద దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఓ అంచనా ప్రకారం 56.4% అనారోగ్యాలు, అసంబద్ధ ఆహారపు అలవాట్ల వల్లే కలుగుతున్నాయి. 'సరైన ఆహారం, మంచి వ్యాయామం చేస్తే కనుక గుండె సమస్యలు, రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా మధుమేహాన్ని 80 శాతం వరకు నివారించగలం' సంయుక్తంగా విడుదల చేసిన గైడ్‌లైన్స్ ముందుమాట సారాంశం. ఇక ఈ సూచికలో కనిపించే 17 మార్గదర్శకాలు కూడా ఇంతే కరాఖండిగా, మన రోజువారీ ఆహారపు అలవాట్లలో రావాల్సిన మార్పులను సూచిస్తున్నాయి.

**వైవిధ్యమే ఆరోగ్యం**

ఆహారంలో తెల్లటి అన్నం ఉంటే సరిపోదు. చపాతీ తింటే ఆరోగ్యం అనుకుంటూ మూడు పూటలా రోటీ తింటే చాలదు. ఆహారంలో వైవిధ్యం ఉన్నప్పుడే శక్తినిచ్చే కేలరీలు, దృఢత్వాన్నిచ్చే మాంసకృత్తులు, జీవక్రియలకు సాయపడే ఖనిజాలు, అవయవాలకు అండగా నిలిచే విటమిన్లు, జీర్ణవ్యవస్థను నడిపించే పీచుపదార్థాలు అన్నీ మనకు అందుతాయి. అది జరగాలి అంటే మనం తీసుకుంటున్న ఆహారంలో తృణ ధాన్యాలు (బియ్యం వంటివి), కూరగాయలు, పండ్లు, కాయధాన్యాలు (కందిపప్పు వగైరా), పాలపదార్థాలు, కొవ్వు పదార్థాలు, పప్పులు (బాదం లాంటివి), దుంపలు, నూనెలు ఇలా అన్నీ ఉండాలి. ఇక్కడో చిక్కు ఉంది. ఇవన్నీ మన ఆహారంలో ఉంటే చాలు అనుకోవడానికి లేదు. మన ఆహారంలో కాయగూరలు, పండ్ల శాతం ఎక్కువ ఉండాలి. ఆ తర్వాత తృణధాన్యాలు, కాయధాన్యాలు, పాలపదార్థాలు, పప్పులు, కొవ్వు పదార్థాలు ఈ ప్రాధాన్యక్రమంలో తగ్గుతూ రావాలి.

**ఆ వెయ్యి రోజులూ కీలకం!**

శిశువు తల్లి కడుపులో ఉన్న తొమ్మిది నెలలు (270 రోజులు), ఆ తర్వాత తన ఎదుగుదలలో కీలకమైన రెండేళ్లు (365о365) ఈ వెయ్యి రోజులూ అటు శిశువుకీ, తల్లికీ కీలకం అంటున్నదీ నివేదిక. దీనికోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోమని సూచిస్తున్నది. గర్భిణులు తగిన పోషకాహారం తీసుకోవాలి. ఇలా తింటున్నప్పుడు తన కడుపులో ఎదుగుతున్న శిశువు బరువుతో కలిపి 10 నుంచి 12 కిలోలు పెరగడం ఓ ఆరోగ్యకరమైన సూచన. ఈ సమయంలో ఫోలిక్ యాసిడ్, డి-విటమిన్ వంటివి కూడా తగినంత అందేలా చూసుకోవాలి. సి-విటమిన్ ఇచ్చే పండ్లు, ఆకుకూరలు, పప్పులతో పాటుగా కాస్త సూర్యరశ్మి తగిలేలా చూసుకోవడం, తగినంత నడక అవసరం. సమృద్ధిగా తినమన్నారు కదా అని కూల్‌డ్రింకులు, కాఫీటీలు, జంక్ ఫుడ్ తీసుకుంటే మాత్రం గర్భిణికి దీర్ఘకాలిక సమస్యలు రావడంతో పాటు శిశువు మీద కూడా ప్రభావం పడుతుంది. చూలాలుగా ఉన్నప్పుడు పొగాకు, మద్యంతో పాటు విపరీతమైన చక్కెర, ఉప్పు ఉన్న పదార్థాలు తినడం తగ్గించుకోవాలి.

**పాలు పట్టడం:** బిడ్డ పుట్టిన దగ్గరి నుంచీ ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే పట్టించాలి. ఆ సమయంలో శిశువు ఎదుగుదలకు కావల్సిన సహజ పోషకాలు ఉండే బలవర్ధకమైన ఆహారం అది. తల్లీబిడ్డల అనుబంధానికీ, ప్రసవం తర్వాత వచ్చే మానసిక శారీరక సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు ఈ చర్య చాలా ఉపయోగపడుతుంది.

**ఆర్నెల్ల తర్వాత**: ఆరు మాసాలు దాటిన శిశువుకి తల్లిపాల నుంచి అందే బలం సరిపోదు. అందుకని ఉడికించిన ఆహారాన్ని అందించాలి. వీటిలో ఉప్పు, చక్కెర శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం పోషకాలు పుష్కలంగా ఉండే పప్పులు, పాలు, పండ్లు, మినుములు, గుడ్లలాంటివి ఎంచుకోవాలి. చిక్కటి జావ, ఉడికించిన బంగాళదుంప, యాపిల్ గుజ్జు అందించాలి. పెరుగుతున్న నెలలతోపాటు ఆహారపు మోతాదును పెంచాలి. ఒక వారానికి సరిపడా చార్ట్ వేసుకుని ఏ రోజు ఏం పెట్టాలి అని నిర్ణయించుకుంటే, పిల్లలకు సమతుల ఆహారం అందించడం తేలిక అవుతుంది. మొలకెత్తిన ధాన్యం గింజలను పొడి చేసి పెట్టడం కూడా చాలా ఉపయోగపడుతుంది. పాలకూర, క్యారెట్, గుడ్డు, చేప, గుమ్మడికాయ, అరటిపండు, పెరుగు లాంటివన్నీ పిల్లల ఆహారంలో చేర్చాలి. అయితే వీటి తయారీలో శుభ్రత చాలా అవసరం. ఎందుకంటే పిల్లల్లో జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది కాబట్టి త్వరగా వాంతులు, విరేచనాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ అనే మాటలు ఈ మధ్య కాలంలో అందరికీ పరిచయం అయిపోయాయి. ఇవి ఫ్యాటీ యాసిడ్స్‌లో భాగం. నూనె, గింజలు, పాలు, నెయ్యి లాంటి ఆహారం నుంచి ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందుతాయి. మన ఒంట్లో హార్మోనుల పనితీరుకు, కణజాలానికి%ॐ% ఆఖరికి జన్యు నిర్మాణానికి ఇవి చాలా కీలకం. ఫ్యాటీ యాసిడ్స్‌లో చాలా రకాలు ఉంటాయి. వాటిలో శాచురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ లాంటివి ప్రమాదకరం అని మనం వింటూనే వస్తున్నాం. ఒంటికి ఉపయోగపడే స్థాయిలో, రీతిలో ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందాలంటే రిఫైన్డ్ నూనెలని వీలైనంత తక్కువగా వాడమని ఈ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. దీని బదులుగా నువ్వుల లాంటి నూనె గింజలను, వేరుశనగ పప్పులతో చేసిన పేస్ట్ లాంటివి వాడితే వంటలో నూనె అవసరం తగ్గిపోతుంది. సోయాబీన్స్, గుడ్లు, చేపలు, వాల్ నట్స్, నెయ్యి, పాలలాంటి వాటి ద్వారా కావల్సిన ఫ్యాటీ యాసిడ్స్ అందుతాయి. ఇక కంటికి కనిపించే కొవ్వును 'విజిబుల్ ఫ్యాట్' అంటారు. వంటకాల్లో పోసే నూనె ఇందుకు ఉదాహరణ. ఇవి రోజుకు 30 గ్రాములకు మించికూడదని ఈ నివేదిక సూచిస్తున్నది. కూరల్లో రిఫైన్డ్ ఆయిల్ వాడకం వల్ల మరో సమస్య కూడా ఉంది. అవి నిలవ ఉండేందుకు, పారదర్శకంగా మారేందుకు, రుచి పెరిగేందుకు నానారకాల రసాయనాలు కలపడంతో పాటు%ॐ% విపరీతంగా శుద్ధి చేస్తారు. ఇలా శుద్ధి చేసేటప్పుడు వాటిలో సహజంగా ఉండే పోషకాలు సైతం నశించిపోతాయి. దీనర్థం మనం వాడే రిఫైన్డ్ ఆయిల్ కేవలం ఓ ఇంధనంలా పనిచేస్తున్నదనే! ఇక అదే నూనెను పదేపదే వేడి చేస్తే జరిగే హాని గురించి తల్చుకుంటేనే భయం వేస్తుంది. ఇక్కడ మరో విషయం చెప్పుకోవాలి. బయట ఆహారాన్ని వండేందుకు వనస్పతిని ఎక్కువగా వాడుతుంటారు. ఈ వనస్పతిని రూపొందించేందుకు హైడ్రోజనేషన్ అనే ప్రక్రియను వాడతారు. అది కూడా ప్రమాదకరమే. ఇక ఇళ్ల నుంచి హోటళ్ల వరకు చాలాచోట్ల వినియోగించే పామ్ ఆయిల్ అన్ని నూనెల్లోకి ప్రమాదకరం అనే హెచ్చరిక కూడా వినిపిస్తున్నదీ నివేదిక.

అఖండ భూమి

సోమవారం 23-09-2024

# భాగస్వామ్యంతో విద్యుత్ ప్లాంట్లు

**తొలిసారిగా సింగరేణి సంస్థతో జట్టు కట్టనున్న జెన్‌కో**

**వారంలో విధివిధానాలు.. నెలలోపు డీపీఆర్‌కు ఆదేశాలు**




రామగుండంలో కొత్తగా నిర్మించతలపెట్టిన థర్మల్ పవర్‌ప్లాంట్ విషయంలో జాయింట్ వెంచర్ విధానానికే రాష్ట్ర సర్కారు సై అన్నది. విద్యుత్తు ఉద్యోగులు, కార్మికులు ఎంతగా వ్యతిరేకించినా సింగరేణి సంస్థతో జట్టుకట్టేందుకు సిద్ధపడింది. సింగరేణి సంస్థ భాగస్వామ్యంతో రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్‌ప్లాంట్‌ను నిర్మించనున్నది. సింగరేణి, టీజీ జెన్‌కో సంయుక్తంగా ఈ ప్లాంట్‌ను నిర్మించనున్నాయి.ఈ ప్లాంట్ నిర్మాణంపై టీజీ జెన్‌కో, సింగరేణి సంస్థలు వారంలోగా విధివిధానాలు ఖరారుచేయాలని, నెలలోగా డీపీఆర్‌ను రూపొందించి సమర్పించాలని ప్రభుత్వం ఆయా సంస్థలను ఆదేశించింది. ఈ మేరకు ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్.. టీజీజెన్‌కో, సింగరేణి సంస్థల సీఎండీలకు శనివారం లేఖలు రాశారు. రాష్ట్రంలో విద్యుత్తు ప్లాంట్లను జెన్‌కో ద్వారానే నిర్మించి చేపడుతున్నారు. ఇప్పటివరకు 6,485 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను జెన్‌కో నిర్మించగా, ఇప్పుడు పవర్‌ప్లాంట్ల నిర్మాణంలో కొత్తగా జాయింట్‌వెంచర్ విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిసారి సింగరేణి సంస్థకు భాగస్వామ్యం కల్పిస్తున్నది.విధివిధానాలు, డీపీఆర్ తయారీ పూర్తికాగానే రెండు సంస్థల మధ్య ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. కాగా, సింగరేణి సంస్థ భాగస్వామ్యాన్ని విద్యుత్తు ఉద్యోగ, కార్మిక సంఘాలు మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ మేర కు పవర్ ఎంప్లాయీస్ జేఏసీ నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అయినా ప్రభుత్వం జాయింట్ వెంచర్ విధానానికే మొగ్గుచూపడం గమనార్హం.

# జీవిత కాల గరిష్టానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు ఎంత వృద్ధి చెందాయంటే



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో మరో జీవిత కాల గరిష్ట రికార్డు నమోదైంది. ఈ నెల 13వ తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 223 మిలియన్ డాలర్లు వృద్ధి చెంది 689.46 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లిందని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.కానీ, ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్సీఏఎస్) మాత్రం 515 మిలియన్ డాలర్లు తగ్గిపోయి 603.63 బిలియన్ డాలర్లతో సరి పెట్టుకున్నాయి. బంగారం రిజర్వ్ నిల్వలు 899 మిలియన్ డాలర్లు వృద్ధి చెంది 62.8 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. మరోవైపు స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) 53 మిలియన్ డాలర్లు క్షీణించి 18.42 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 108 మిలియన్ డాలర్లు పడిపోయి 4.52 బిలియన్ డాలర్లకు చేరాయి.

# 25న భారత్ మార్కెట్లో వివో వీ40ఈ ఫోన్ లాంచింగ్ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో ఫోన్ ను త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. వివో వీ40, వివో వీ40 ప్రో ఫోన్లతో వివో వీ40ఈ ఫోన్ జత కలుస్తుంది. రెండు కలర్ ఆప్షన్లతోపాటు 6.77 అంగుళాల డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుందని భావిస్తున్నారు. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.ఫోన్ ఈ నెల 25 మధ్యాహ్నం 12 గంటలకు ఆవిష్కరిస్తారు. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.77 అంగుళాల ఫుల్ హెచ్డీం 3డీ కర్వ్ డిస్‌ప్లే, హెచ్డీఆర్ 10ం సపోర్ట్, ఔరా లైట్‌తోపాటు ఇనిఫినిటి ఐ కెమెరా ఉంటుంది. 50-మెగా పిక్సెల్ సోనీ సెన్సర్ విత్ 2ఎక్స్ పోర్ట్రెట్ మోడ్, 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ, వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఏఐ ఎరేజర్, ఏఐ ఫోటో ఎన్‌హాన్సర్ వంటి ఫీచర్లకు కెమెరా సెటప్ మద్దతుగా ఉంటుంది. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుందీ ఫోన్.

# 76 వేలకు పుత్తడి

**ఒకేరోజు రూ.800 పెరిగిన తులం**




బంగారం సామాన్యుడికి అందనంటుంది. రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న పుత్తడి శనివారం 76 వేలకు చేరువైంది. అంతర్జాతీయ మార్కెట్లో అనూహ్యంగా ధరలు పుంజుకోవడం, ఫెడ్ వడ్డీరేట్లను భారీగా తగ్గించడంతో ఎగువముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర శనివారం ఒకేరోజు రూ.820 ఎగబాకి రూ.75,930 పలికింది. అంతకుముందు ఇది రూ.75,110గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ ధర కూడా రూ.750 అందుకొని రూ.69,600కి చేరుకున్నది.దీంతోపాటు వెండి ధరలు కూడా మరింత పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.500 పెరిగి రూ.98 వేలకు చేరుకున్నది. మరోవైపు, ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధరలు 27 శాతం వరకు పెరిగాయి. 2010 తర్వాత ఒకే ఏడాది ఇంతటి స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. మధ్యప్రాచ్యం దేశాల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన నెలకొన్నది. ధరలు అంతకంతకు పెంజుకోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. గరిష్ఠ స్థాయికి పుత్తడి చేరుకోవడంతో కొనుగోళ్లు చేయడానికి జంకుతున్నారని ఆభరణాల వర్తకులు వెల్లడించారు.

### గ్లోబల్ మార్కెట్లో రికార్డు

అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడి రికార్డుల మీద రికార్డుల స్థాయిలో ర్యాలీ జరుపుతున్నది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను అర శాతం తగ్గించడంతో పెట్టుబడిదారులు తమ నిధులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,600 డాలర్ల పైకి చేరుకున్నది.స్పాట్ మార్కెట్లో పుత్తడి విలువ 1.3 శాతం ఎగబాకి 2,620.26 డాలర్లు పలికింది. బంగారం చరిత్రలో ఇంతటి స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. అలాగే వెండి కూడా 1.4 శాతం బలోపేతమై 31.21 డాలర్లకు చేరుకున్నది. ప్రస్తుతం రికార్డు స్థాయిలో ర్యాలీ జరుపుతున్నప్పటికీ త్వరలో కరెక్షన్ గురయ్యే అవకాశాలున్నాయని పెట్టుబడిదారులు హెచ్చరిస్తున్నారు.

# ఓయో చేతికి అమెరికా హొటళ్లు

**ఒప్పందం విలువ రూ.4,300 కోట్లు**



దేశీయ ఆతిథ్య సేవల సంస్థ ఆయోఅగ్రరాజ్యం అమెరికాలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధమైంది. అమెరికాలోని బడ్జెట్ హొటల్ చెయిన్ మోటల్ 6, స్టూడియో 6 బ్రాండ్ హొటళ్లను నడుపుతున్న జీ6 హాస్పిటాల్టీని కొనుగోలు చేయబోతున్నది. జీ6లో పెట్టుబడులు పెట్టిన బ్లాక్ స్టోన్ రియల్ ఎస్టేట్ నుంచి 525 మిలియన్ డాలర్ల(రూ.4,300 కోట్లకు పైమాటే)కు కొనుగోలు చేయబోతున్నట్లు ఓయో మాతృ సంస్థ ఓర్వల్ స్టేస్ ప్రకటించింది.పూర్తిస్థాయిలో నగదు రూపంలో జరగనున్న ఈ ఒప్పందం ఈ ఏడాది నాలుగో త్రైమాసికం నాటికి పూర్తికాగలదనే విశ్వసాన్ని ఓయో వ్యక్తం చేసింది. మోటల్ 6 గడిచిన ఏడాదికాలంలో 1.7 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. 2019లో అమెరికాలో అడుగుపెట్టిన ఓయో..35 స్టేట్స్‌లో 320 హొటళ్లలో ఆతిథ్య సేవలు అందిస్తున్నది. కేవలం 2023లో 100 హొటళ్లను తన పరిధిలోకి తీసుకొచ్చిన సంస్థ..2024లోనే ఇదే పంతాను కొనసాగిస్తూ 250 హొటళ్లలో తన సేవలు అందిస్తున్నది.ఈ సందర్భంగా ఓయో ఇంటర్నేషనల్ సీఈవో గౌతమ్ స్వరూప్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఓ స్టార్టప్ కంపెనీ తన ఉనికి చాటుకోవడంతో ఈ కొనుగోలు కీలక మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. మోటల్ 6కు అమెరికాలో మంచి గుర్తింపువున్నదన్న ఆయన..ఓయోకున్న అనుభవంతో మరింత వృద్ధి సాధిస్తామన్న ధీమను వ్యక్తంచేశారు. ఈ కొనుగోలు సంస్థను వేరే సంస్థగా కొనసాగిస్తామన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఎఫెక్ట్.. తగ్గిన పెట్టుబడుల వ్యయం

**తొలి త్రైమాసికంలో భారీగా కుదింపు**

**ఏపీలో 88.7 శాతం, తెలంగాణలో 40.4 శాతం కోత**

**కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడి**

**సార్వత్రిక ఎన్నికలే కారణం**

రాష్ట్రాల ఆర్థిక వృద్ధికి ప్రాణం పోసే మూలధన వ్యయంపై పార్లమెంట్ ఎన్నికలు తీవ్ర ప్రభావం చూపించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని గణనీయంగా తగ్గించాయి. గత తొలి త్రైమాసికంతో పోలిస్తే ఏపీ 88.7 శాతం, తెలంగాణ 40.4 శాతం పెట్టుబడి వ్యయాన్ని కుదించాయి.పెద్దమొత్తంలో రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) కలిగిన 15 రాష్ట్రాలకుగాను 10 రాష్ట్రాలు తొలి త్రైమాసికంలో పెట్టుబడుల ఖర్చులకు పెద్దమొత్తంలో కోతలు పెట్టాయి. పార్లమెంట్ ఎన్నికల కారణంగా పెట్టుబడుల వ్యయాన్ని ఆయా రాష్ట్రాలు భారీగా తగ్గించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన డాటా విశ్లేషణలో వెల్లడైంది.

### తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన పెట్టుబడి వ్యయం

ఆంధ్రప్రదేశ్‌లో 2023 జూన్ నాటికి పెట్టుబడుల ఖర్చు రూ.12,495 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ.1,417 కోట్లకు.. అంటే 88 శాతం తగ్గింది. తెలంగాణలో 2023 జూన్ నాటికి రూ.9,817 కోట్ల నుంచి 2024 జూన్ నాటికి రూ. 5,854 కోట్లకు.. అంటే 40 శాతం తగ్గుదల నమోదైంది. గుజరాత్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో కూడా పెట్టుబడుల ఖర్చులో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2024 మొదటి త్రైమాసికం నాటికి రాష్ట్రాల పెట్టుబడుల ఖర్చు బడ్జెట్ నిష్పత్తి.. 5 శాతం నుంచి 20 శాతం మధ్యనే ఉన్నది.ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు బడ్జెట్‌లో కేటాయించిన నిష్పత్తుల కంటే పెట్టుబడుల ఖర్చులో తకువ శాతం నమోదు చేశాయి. మొదటి త్రైమాసికంలో 27 రాష్ట్రాల మొత్తం మూలధన వ్యయం గత సంవత్సరం కంటే గణనీయంగా తగ్గింది. జూలై నెలలో మాత్రం 6.8 శాతం పెరుగుదల నమోదైంది. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో రాష్ట్రాల మూలధన వ్యయం 6.5 శాతం తగ్గింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తన మూలధన వ్యయంలో 35 శాతం కోత విధించింది.



### ఇది రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకమే

రాష్ట్రాల్లో పెట్టుబడుల వ్యయం తగ్గుదలకు ప్రధాన కారణం సార్వత్రిక ఎన్నికలు అని ఆర్థిక నిపుణుడు సుజన్ హజ్రా అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితి రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి ధోరణి కనిపించిందని తెలిపారు. రాష్ట్రాల మూలధన వ్యయంలో తగ్గుదల రాష్ట్రాల అభివృద్ధిని పెద్ద ఎత్తున దెబ్బతీస్తుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు సృష్టి, ఆర్థిక వృద్ధి వంటి అంశాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

# ఇండ్ల అమ్మకాలు ధమాల్! హైదరాబాద్‌లో 42 శాతం సేల్స్ డౌన్

**ఈ జూలై-సెప్టెంబర్‌పై ప్రాప్‌ఈక్విటీ అంచనా**

గతమెంతో ఘనం అన్నట్టుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తయారైందా? అంటే అవుననే సమాధానమే వస్తున్నదిప్పుడు. ప్రముఖ రియల్ ఎస్టేట్ డాటా అనలిటిక్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ శుక్రవారం విడుదల చేసిన అంచనాలను చూస్తే ఇదే అర్థమవుతున్నది మరి. దేశంలోని 9 ప్రధాన నగరాల్లో ప్రస్తుత జూలై-సెప్టెంబర్ త్రైమాసికం ఇండ్ల అమ్మకాలపై ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్టును విడుదల చేసింది.దీని ప్రకారం 42 శాతం క్షీణతతో హైదరాబాద్ నగరం ముందుండటం గమనార్హం. ఆ తర్వాత బెంగళూరు (26 శాతం), కోల్‌కతా (23 శాతం), పుణె (19 శాతం), చెన్నై (18 శాతం), ముంబై (17 శాతం), థానె (10 శాతం) ఉన్నాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో 22 శాతం, నవీ ముంబైలో 4 శాతం చొప్పున పెరిగే వీలున్నట్టు పేర్కొన్నది. కాగా, మొత్తం ఈ 9 నగరాల్లో ఈ జూలై-సెప్టెంబర్‌లో ఇండ్ల విక్రయాలు 1,04,393 యూనిట్లుగా ఉండొచ్చన్నది. నిరుడు ఇదే వ్యవధిలో 1,26,848 యూనిట్ల అమ్మకాలు జరిగినట్టు పేర్కొన్నది. దీంతో 18 శాతం పతనానికి అవకాశాలున్నట్టు ప్రాప్‌ఈక్విటీ తెలిపింది.

### 12వేల యూనిట్లకే పరిమితం

హైదరాబాద్‌లో ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఇండ్ల అమ్మకాలు 12,082 యూనిట్లుగా ఉండొచ్చని ప్రాప్‌ఈక్విటీ చెప్తున్నది. గత ఏడాది ఇదే వ్యవధిలో 20,658 యూనిట్ల విక్రయాలు జరిగాయన్నది. దీంతో తాజా సర్వేలో అన్ని నగరాల కంటే హైదరాబాద్‌లోనే అత్యంత క్షీణత నమోదవుతున్నది. గత ఏడాదిదాకా దేశంలోనే అత్యంత ఎక్కువగా ఇండ్ల అమ్మకాలు ఇక్కడ జరిగిన విషయం తెలిసిందే. ముంబై, బెంగళూరు వంటి నగరాలనూ దాటుకొని గడిచిన పదేండ్లలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోయింది. కానీ ఇప్పుడు సీన్ రివర్సైంది.



### హైడ్రా ఎఫెక్ట్!

తాజా గణాంకాలను చూస్తే.. హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాల తగ్గుదలకు 'హైడ్రా' భయాలే కారణమన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయి. కొందరు అక్రమార్కులు చేసిన పనికి మొత్తం నిర్మాణ రంగమే మందగమనంలోకి వెళ్లిపోయిందని రియల్టర్లు, అనుబంధ రంగాల వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ లే-అవుట్లతో అమాయక జనాలు ఆగమైపోయారని, కొత్తగా కొనేందుకూ ఎవరూ ఆసక్తి చూపడం లేదని అంటున్నారు.చెరువుల చుట్టుపక్కల్లోనైతే చాలా దూరం వరకు అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, ఇండిపెండెంట్ హౌజ్‌లు, ఓపెన్ ప్లాట్ల జోలికి ఎవరూ వెళ్లడం లేదని, పెట్టిన పెట్టుబడులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితులు ఇలాగే సాగితే నిర్మాణ రంగం.. మళ్లీ కరోనా సంక్షోభం నాటి పరిస్థితుల్ని చూడకతప్పదన్న ఆందోళనల్నీ కనబరుస్తున్నారు. నిజానికి దసరా, దీపావళి పండుగల సమయాల్లో హౌజింగ్ సేల్స్ ఊపందుకుంటాయి. కానీ నగరంలో ఆ సంకేతాలేవీ కనిపించట్లేదిప్పుడు.

# మారుతి వ్యాగన్‌ఆర్ వాల్ట్ లిమిటెడ్ ఎడిషన్ లాంచింగ్ రూ.5.65 లక్షల నుంచి షురూ





ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన వ్యాగన్ ఆర్ వాల్ట్జ్ లిమిటెడ్ ఎడిషన్ కారును భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.5.65 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. వ్యాగన్‌ఆర్ కారు ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, జడ్ఎక్స్ఐ వేరియంట్లలో పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో లభిస్తుంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న మారుతి సుజుకి కార్లలో వ్యాగన్‌ఆర్ ఒకటి. 1999లో ఆవిష్కరించినప్పటి నుంచి 32.50 లక్షల యూనిట్ల వ్యాగన్‌ఆర్ కార్లు అమ్ముడు పోయాయి. మిడ్ సైజ్ హ్యాచ్ బ్యాక్ సెగ్మెంట్ కార్ల విక్రయాల్లో వ్యాగన్‌ఆర్ కార్లది 64 శాతం వాటా.మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ ఎక్స్‌టీరియర్‌గా ఫాగ్ ల్యాంప్స్, వీల్ ఆర్క్ క్లాడింగ్, బంపర్ ప్రొటెక్టర్స్, సైడ్ స్కర్ట్స్, బాడీ సైడ్ మోల్డింగ్, ఫ్రంట్ క్రోమ్ గ్రిల్లె తదితర ఫీచర్లు ఉంటాయి. ఇంటీరియర్‌గా స్టైలింగ్ కిట్, డిజైనర్ ఫ్లోర్ మ్యాట్స్ ఉన్నాయి. అదనంగా టచ్ స్క్రీన్ మ్యూజిక్ సిస్టమ్, సెక్యూరిటీ సిస్టమ్, రివర్స్ పార్కింగ్ కెమెరా కూడా జత చేశారు. సేఫ్టీ కోసం డ్యుయల్ ఎయిర్ బ్యాగ్స్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్) విత్ ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఈబీడీ), ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), హిల్ హోల్డ్ తోపాటు 12కి పైగా సేఫ్టీ ఫీచర్లు ఉంటాయి.మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ లిమిటెడ్ ఎడిషన్ కారు టూ కే సిరీస్ ఇంజిన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.0 లీటర్ల పెట్రోల్, 1.2 లీటర్ల పెట్రోల్ %-% డ్యుయల్ జెట్, డ్యుయల్ వీవీటీ విత్ ఐడిల్ స్టార్ట్ స్టాప్ (ఐఎస్ఎస్) టెక్నాలజీస్ ఫీచర్లతో కూడిన ఇంజిన్లు ఉంటాయి. రెండు ఇంజిన్లు మాన్యువల్ ట్రాన్స్ మిషన్, ఆటోమేటిక్ ట్రాన్స్ మిసన్ ఆప్షన్లతో వస్తున్నాయి. 1.0 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ విత్ సీఎన్జీ ఆప్షన్ కలిగి ఉంటుంది. వ్యాగన్‌ఆర్ వాల్ట్ పెట్రోల్ వేరియంట్ లీటర్ పెట్రోల్ మీద 25.19 కి.మీ మైలేజీ ఇస్తుంది. వ్యాగన్‌ఆర్ వాల్ట్ సీఎన్జీ వేరియంట్ కిలో సీఎన్జీపై 33.48 కి.మీ మైలేజీ అందిస్తుంది. 2012 నాటికి వ్యాగన్‌ఆర్ 10 లక్షలు, 2017 నాటికి 20 లక్షలు, 2023 నాటికి 30 లక్షల కార్లు అమ్ముడు పోయాయి. గత ఆర్థిక సంవత్సరంలో మిడ్ హ్యాచ్ బ్యాక్ కార్ల విక్రయాల్లో 61 శాతం వాటా గల వ్యాగన్ ఆర్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 64 శాతానికి పెరుగనున్నది.

# అక్టోబర్ 3 నుంచి ఎంజీ విండ్సార్ ఈవీ బుకింగ్స్ రూ.13.50 లక్షల నుంచి షురూ

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా భారత్ మార్కెట్లో తన పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారు విండ్సార్ ఈవీ కారును ఆవిష్కరించింది. తాజాగా శనివారం వేరియంట్ల వారీగా ధరలు ప్రకటించింది. ఎంట్రీ లెవల్ ట్రిమ్ ధర రూ.13.50 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమైంది. జడ్ఎస్ ఈవీ, కామెట్ ఈవీ తర్వాత భారత్ మార్కెట్లోకి వస్తున్న ఈవీ కారు.. విండ్సార్ ఈవీ. మూడు వేరియంట్లలో విండ్సార్ ఈవీ కారు వస్తోంది ఎక్సైట్ వేరియంట్ రూ.13.50 లక్షలు, ఎక్స్‌క్లూజివ్ వేరియంట్ రూ.14.50 లక్షలు, ఎసెన్స్ వేరియంట్ రూ.15.50 లక్షలు పలుకుతుంది. ఆకర్షణీయ ప్యాకేజీ, ధరలతో విండ్సార్ ఈవీ కారును అప్ గ్రేడ్ చేస్తారు. ఎలక్ట్రిక్ కార్ల వైపు మళ్లే కస్టమర్లకు మరిన్ని ఇన్సెంటివ్ లు ఇస్తామని జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బాజ్వా తెలిపారు. గ్రీన్ ఫ్యూచర్ దిశగా పరివర్తనకు అవకాశం కల్పిస్తామన్నారు.ఎంజీ విండ్సార్ ఈవీ కారు పర్మినెంట్ సింక్రోనియస్ మటార్ విత్ 38కిలోవాట్ల లిథియం ఐరన్ ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్పీ) బ్యాటరీతో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 136 పీఎస్ విద్యుత్, 200 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సింగిల్ చార్జింగ్ చేస్తే 332 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎకోం, ఎకో, నార్మల్, స్పోర్ట్ డ్రైవింగ్ మోడ్‌ల్లో లభిస్తుంది.ఎయిరో గ్లైడ్ డిజైన్ తోపాటు ఎంజీ విండ్సార్ ఈవీ ఫ్యూచరిస్టిక్ లుక్ కలిగి ఉంటుంది. ఇల్యూమినేటెడ్ ఫ్రంట్ లోగో, ఎల్ఈడీ లైట్స్, ఫ్లష్ డోర్ హ్యాండిల్స్, 18-అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎయిర్ లాంజ్ సీట్స్, ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్స్, 15.6 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పీఎం 2.5 ఫిల్టర్, పవర్డ్ టెయిల్ గేట్, పనోరమిక్ సన్ రూఫ్, 135 డిగ్రీల రీక్లైన్ యాంగిల్ తోపాటు రేర్ సీట్లు 60:40 నిష్పత్తిలో ఉంటాయి.80కి పైగా కనెక్టెడ్ ఫీచర్లతో విండ్సార్ ఈవీ కారుకు జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా.. ఇస్మార్ట్ కనెక్టివిటీ టెక్నాలజీ అందజేస్తుంది. 36కి పైగా స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లతో ఆపరేషన్ల కోసం డిజిటల్ బ్లూటూత్ కీ కలిగి ఉంటుంది. ఎంజీ-జియో ఇన్నోవేటివ్ కనెక్టివిటీ ప్లాట్ ఫామ్ (ఎంజీ-జియో ఐసీపీ) కల తొలి జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోడల్ కారు విండ్సార్ ఈవీ.ఎంజీ విండ్సార్ ఈవీ కార్ల బుకింగ్స్ అక్టోబర్ మూడో తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ (బాస్) ఇన్షియేటివ్ కింద దీని ధర రూ.9.99 లక్షలు ం రూ.3.5 ఫర్ కిలోమీటర్ బ్యాటరీ రెంటల్ ఉంటాయి. బ్యాటరీ మీద లైఫ్ టైం వారంటీతో వస్తున్న తొలి ఈవీ కారు విండ్సార్ ఈవీ. ఎంజీ యాప్ తో ఈ-హెచ్‌యూబీ ద్వారా విండ్సార్ ఈవీ కారును ఏడాది పాటు పబ్లిక్ చార్జింగ్ స్టేషన్ల వద్ద ఉచితంగా చార్జింగ్ చేసుకోవచ్చు. మూడేండ్ల తర్వాత లేదా 45 వేల కి.మీ దూరం ప్రయాణించిన తర్వాత విండ్సార్ ఈవీ విలువలో 60 శాతం తిరిగి కస్టమర్లు పొందొచ్చు.



# ఎఫ్‌డీఐలో భారీ వృద్ధి




విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకట్టుకోవడంలో భారత్ దూసుకుపోతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో ఎఫ్‌డీఐలు 23.6 శాతం ఎగబాకి 27.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.క్రితం ఏడాది ఇదే సమయంలో భారత్‌లోకి 22.4 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. దీంట్లో నికర ఎఫ్‌డీఐలు 3.8 బిలియన్ డాలర్ల నుంచి 5.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తన బుల్‌టెన్‌లో పేర్కొంది. సింగపూర్, మారిషస్, నెదర్లాండ్స్‌తోపాటు అమెరికా, బెల్జి యం, జపాన్ దేశాల నుంచి అత్యధిక ఎఫ్‌డీఐలు వచ్చాయని పేర్కొంది.

# తగ్గిన కోమెట్ ధర

జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా.. కోమెట్ ధరను భారీగా తగ్గించింది. బ్యాటరీ యాస్ ఏ సర్వీసు కింద కొనుగోలు చేసిన వారికి ఈ మాడల్ ధరను రూ.2 లక్షల వరకు కోత పెట్టింది.దీంతో కోమెట్ ఈవీ ధర రూ.4.99 లక్షలకు తగ్గనున్నది. ఎక్స్‌షోరూం ధర రూ.6.99 లక్షలు. ఈ నూతన ధరలతో కిలోమీటరుకు అయ్యే ఖర్చు రూ.2.5కి తగ్గనున్నదని పేర్కొంది. సింగిల్ చార్జింగ్‌తో ఈ కారు 230 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్ మనసులు గెలుచుకుంటోంది

ఒక్కో సినిమాలో నటించేందుకు నేటితరం కథానాయికలు కోట్లలో పారితోషికాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే ఒక్కో సినిమాలో నటించేందుకు నేటితరం కథానాయికలు కోట్లలో పారితోషికాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హిందీ చిత్రాల్లో నటించేందుకు 5 కోట్ల వరకూ పారితోషికం అందుకుంటోందని ఇంతకుముందు కథనాలొచ్చాయి. ఇప్పుడు టాలీవుడ్ డెబ్యూ మూవీ దేవర కోసం భారీ మొత్తంలో పారితోషికం అందుకుంటోంది. అయితే పారితోషికం అందుకుని, కేవలం నటనలో తన పార్ట్ పూర్తి చేసి వెళ్లిపోవడమేనా? అంటే కానే కాదని జాన్వీ కపూర్ నిరూపిస్తోంది. ఈ భామ తాను నటించే సినిమాల ప్రమోషన్స్ ని ఎంతో బాధ్యతగా తన భుజాన వేసుకుని నడిపిస్తుంది. ఇంతకుముందు మిస్టర్ అండ్ మిసెస్ మాహి- రూహీ- మిలీ వంటి చిత్రాల ప్రచారానికి జాన్వీ ఏం చేసిందో చూసారు నెటిజనులు. క్రికెట్ నేపథ్యంలో రూపొందించిన మిస్ట్ అండ్ మిసెస్ మాహి చిత్రం ప్రమోషన్ కోసం జాన్వీ తపించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సోషల్ మీడియాలు సహా వీలున్న అన్ని వేదికలపైనా జాన్వీ తన చిత్రాన్ని ప్రమోట్ చేసుకుంది. క్రికెట్ స్టేడియంకి వెళ్లి ధోని పేరుతో బోలెడంత ప్రచారం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు తన టాలీవుడ్ డెబ్యూ మూవీ దేవర కోసం ఇదే స్ట్రాటజీని అనుసరిస్తోంది జాన్వీ. ప్రచారంలో తనదైన ఒరవడిని చూపిస్తూ బాధ్యతతో నడుచుకుంటున్న ఈ బ్యూటీ తారక్ అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దేవర ప్రచారం కోసం అవకాశం ఉన్న ఏ వేదికను జాన్వీ విడిచిపెట్టడం లేదు. జాన్వీ తన ఇటీవలి సోషల్ మీడియా పోస్ట్లో అంబానీ పెళ్లి నుంచి ఫోటోలను షేర్ చేస్తూనే మధ్యలో చతంగం అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి దేవరకు ప్రచారం చేసుకుంది. తన పాత్ర తంగంను -నమ్మశక్యం కాని వినోదాత్మక పాత్ర- అని అభివర్ణించింది. దేవర చిత్రంలో భాగమైనందుకు తన కృతజ్ఞతలు తెలియజేసింది. దాదాపు 300కోట్ల బడ్జెట్ తో రూపొందించిన దేవర చిత్రానికి కొరటాల దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. దేవర: పార్ట్ 1 ఈ ఏడాది సెప్టెంబర్ 27న విడుదల కానుంది. దసరా సెలవులే టార్గెట్ గా వస్తోంది. ఈ చిత్రంలో సైఫ్ అలీ ఖాన్ ముఖ్యమైన పాత్రలో నటించగా.. తారక్ - సైఫ్ మధ్య సన్నివేశాలు మరో లెవల్లో అలరిస్తాయని చెబుతున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం దేవరకు ప్రధాన అస్సెట్ కానుంది. చిత్రబృందం ఇంకా ప్రచారంలో కొంత నెమ్మదిగా ఉన్నా కానీ.. జాన్వీ ప్రచారం ఫ్యాన్స్ లో ఉత్సాహం పెంచుతోంది. జాన్వీ ప్రయత్నం ఎన్టీఆర్ అభిమానుల మనసులను గెలుచుకుంటోంది.



# బాలీవుడ్ హిట్ మూవీ రీమేక్




ఆ ఇద్దరు తెలుగు హీరోలు పోటీ! 2023 టొరెంటో ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శించడం వల్ల కిల్ మూవీ అంతర్జాతీయ సినిమా ప్రముఖుల దృష్టిలో కూడా పడింది. 'ఇండియాలో ఇప్పటివరకు ఎవరూ చూడని అత్యంత హింసాత్మక సినిమా' అంటూ ప్రమోషన్స్ జరుపుకున్న బాలీవుడ్ మూవీ కిల్. స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్, గునీత్ మోంగా, అపూర్వ మెహతా సంయుక్తంగా నిర్మించిన ఆ సినిమాకు నిఖిల్ నగేష్ భట్ దర్శకత్వం వహించారు. 2023 టొరెంటో ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శించడం వల్ల కిల్ మూవీ అంతర్జాతీయ సినిమా ప్రముఖుల దృష్టిలో కూడా పడింది. అయితే ఈ సినిమాను హాలీవుడ్ సూపర్ స్టార్ జాన్ విక్ ఇంగ్లీష్ లో రీమేక్ చేయాలని ఫిక్స్ అవ్వడంతో మూవీపై మరింత బజ్ క్రియేట్ అయింది. లక్ష్య, రాఘవ్ జుయెల్, ఆశిష్ విద్యార్థి, హర్ష్ చాయా, తాన్యా మణిక్ తలా, అభిషేక్ చౌహాన్ కీలక పాత్రలు పోషించిన కిల్ మూవీ.. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్ అయిన ఫస్ట్ వీక్ కు గాను రూ.11 కోట్ల వసూలు చేసి మంచి విజయం సాధించింది.ఈ సినిమాలో ఎక్కువ మంది కొత్త నటీనటులు, టెక్నీషియన్లు కనిపించారు. స్టోరీ అంతా ఓ ట్రైన్ లో సాగుతోంది. దీంతో కాస్త భారీగానే నిర్మించారు మేకర్స్. రూ.15 కోట్లకు పైగా వెచ్చించారని సమాచారం. ప్రమోషన్స్ ఎక్కువగా లేకపోయినా మౌత్ టాక్ తో క్లీన్ హిట్ అయిన ఈ మూవీ.. మంచి రివ్యూలు కూడా అందుకుంది. అయితే ఇప్పుడు ఈ సినిమా రీమేక్ హక్కులను పొందేందుకు ఇద్దరు తెలుగు యంగ్ హీరోలు ట్రై చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. సుధీర్ బాబుతో పాటు కిరణ్ అబ్బవరం టీమ్స్.. కరణ్ జోహార్ సొంత బ్యానర్ అయిన ధర్మ ప్రొడక్షన్స్ ను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే తెలుగులోనే కాకుండా.. తమిళం, మలయాళ మార్కెట్ లలో కూడా క్లిక్ అయ్యే ఫేమ్ ఉన్న హీరో కోసం కిల్ మేకర్స్ వెతుకుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఎవరికి ఆ అవకాశం దక్కుతుందోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక మూవీ స్టోరీ విషయానికొస్తే.. రైలులో హీరో (జవాన్) తోపాటు ఆయన ప్రేయసి ప్రయాణిస్తారు. అదే సమయంలో వచ్చిన దొంగల ముఠా కత్తులు, తుపాకులతో రైలులో బీభత్సం సృష్టిస్తుంది. జవాన్ ప్రేయసిని ముఠా చంపేస్తుంది. ఆ తర్వాత హీరో చాలా క్రూరంగా మారతారు. ఆ దొంగల ముఠాను అంతం చేసేందుకు నడుం బిగిస్తారు. చివరకు ఏం జరిగిందనేది సినిమా. మరి రీమేక్ లో ఏ హీరో నటిస్తారో వేచి చూడాలి.

# హబ్బీతో నయన్ ఎంతో ఆప్యాయంగా!

విగ్నేష్ శివన్-నయనతారల దంపతుల మధ్య బాండింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. విగ్నేష్ శివన్-నయనతారల దంపతుల మధ్య బాండింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ప్రొఫెషనల్ గా ఎంత బిజీగా ఉన్నా? ఫ్యామిలీ లైఫ్ కంటూ కొంత స్పేస్ కేటాయించుకుని రేర్ గా వెకేషన్లుకు వెళ్తుంటారు. 10-15 రోజుల పాటు విదేశాల్లో చిల్ అవుతుంటారు. ఆ మూవ్ మెంట్స్ ని ఇన్ స్టా వేదికగా అభిమానులకు షేర్ చేస్తుంటారు. తాజాగా నయన్-విగ్నేష్ మధ్య బాండింగ్ ని రివీల్ చేస్తూ మరో ఫోటోని షేర్ చేసారు. ఇదిగో ఇక్కడిలా భర్త ప్రేమలో నయన్ మునిగిపోయింది. ఈ ఫోటో సెషన్ లో ఇద్దరు సంప్రదాయ దుస్తులు ధరించారు. షర్ట్..పంచెను విగ్నేష్ ధరించగా, అదే రంగు చీరలో నయనతార తళుకులీనింది. చీర మ్యాచింగ్ మెడలో డిజైనర్ యాక్సరీస్ ధరించింది. హెయిర్ మాత్రం దగ్గరకు తీసి కొప్పులా ముడేసింది. విగ్నేష్ నయన్ ని ప్రేమతో దగ్గరకు తీసుకుని చేతిలో చేయి వేసి..నుదిటిపై ప్రేమతో ముద్దు పెట్టాడు. ఈ సమయంలో ఇద్దరు కళ్లు మూసుకుని ఒకరిపై ఒకరు ప్రేమను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. భార్యాభర్తలిద్దరు సంప్రదాస్తుల్లో ఎంతో అందంగా ఉన్నారంటూ నెటి జనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లైన తర్వాత ఇద్దరు ఇలా కనిపించడం ఇదే తొలిసారి. కనులకు ఎంతో విందుగా ఉందంటూ నయన్ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఇక వృత్తి పరంగా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నారు. దర్శకుడిగా విగ్నేష్ శివన్...నటిగా నయన్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం నయనతార తమిళ్ తో పాటు మలయాళంలోనూ సినిమాలు చేస్తోంది. ఓ పది సినిమాల వరకూ సెట్స్ లో ఉన్నాయి. వాటిలో కొన్ని షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ లో ఉండగా, మరికొన్ని ఆన్ సెట్స్ లో ఉన్నాయి.



# ఫుట్‌బాల్ టీమ్‌పై స్టార్ హీరో భారీ పెట్టుబడులు

జూలై 11 గురువారం నాడు పృథ్వీరాజ్ తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో జట్టు పేరు 'ఫోర్కా కొచ్చి ఎఫ్‌సి' అని ప్రకటించాడు.
మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ తన భార్య సుప్రియా మీనన్ కేరళ సూపర్ లీగ్ జట్టుకు సహ-యజమానులుగా కొనసాగుతామని ప్రకటించారు. పృథ్వీరాజ్ జట్టు అధికారిక పేరు కోసం సలహాలను కోరుతూ పబ్లిక్ పోస్ట్‌ను సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. జూలై 11 గురువారం నాడు పృథ్వీరాజ్ తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో జట్టు పేరు 'ఫోర్కా కొచ్చి ఎఫ్‌సి' అని ప్రకటించాడు. ఫుట్‌బాల్‌లో కొచ్చి కొత్త శక్తిని పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. మేము ఈ కొత్త పేరుతో మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు కొచ్చి ఫోర్స్ విజయంలో దూకుడు సహా అంతులేని అవకాశాల కోసం సిద్ధంగా ఉంది. మేం ప్రపంచ స్థాయి ఆటగాళ్లను ఏకం చేస్తాము. ఫుట్‌బాల్ ప్రతిభ కొచ్చికి స్ఫూర్తినిస్తుంది. ప్రతి అభిమానిని మా వారసత్వంలో భాగం చేయడం ఇష్టపడతాం అని తెలిపారు. స్కోర్‌లైన్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కేరళ ఫుట్‌బాల్ అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న కేరళ ఫుట్‌బాల్ లీగ్ ప్రారంభ సెషన్‌లో పాల్గొనే ఆరు జట్లలో ఫోర్కా కొచ్చి కూడా ఉంది. ఇది రాష్ట్ర ఫుట్‌బాల్ వ్యవస్థను సుసంపన్నం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కేరళ ఫుట్‌బాల్‌కు ప్రోత్సాహం సుప్రియా మీనన్ కూడా తన సొంత రాష్ట్రంలో జరుగుతున్న సూపర్ లీగ్ కేరళ వంటి ప్రీమియర్ స్పోర్ట్స్ ఈవెంట్‌కు తన బలమైన మద్దతును తెలియజేసింది. తన ప్రచారం వల్ల ఎక్కువ మంది మహిళా క్రీడా ఔత్సాహికులను స్టేడియంలలో ప్రత్యక్షంగా జరిగే మ్యాచ్‌లకు హాజరయ్యేలా ప్రేరేపించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. కొచ్చి జట్టు సహ-యజమానులు నస్లీ మహ్మద్, ప్రవీష్ కుజిపల్లి, షమీమ్ బాకర్, మహ్మద్ షైజల్ కేరళ టీమ్ బలోపేతం కావాలని ఆశిస్తున్నారు. "ఇటువంటి పెట్టుబడులు కేరళ ఫుట్‌బాల్‌కు .. మన రాష్ట్ర క్రీడా ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. ఇతర పరిశ్రమల నుండి ఎక్కువ మంది ప్రముఖుల భాగస్వామ్యం క్రీడలు తదుపరి స్థాయికి ఎదగడానికి సహాయపడుతుంది" అని జట్టులో పెట్టుబడి పెట్టిన పృథ్వీరాజ్ పై అధ్యక్షుడు, నవాస్ మీరన్ వ్యాఖ్యానించారు.



# ఓ వైపు ట్రెడిషనల్ మరోవైపు గ్లామర్

పాన్ ఇండియా హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన్న. ఈ బ్యూటీ ప్రస్తుతం పుష్ప ది రూల్ మూవీ చేస్తోంది. ఈ సినిమాలో ఆమె పోర్షన్ కి సంబంధించిన సీక్వెన్స్ ఇప్పటికే కంప్లీట్ అయిపోయాయి. గత ఏడాది యానిమల్ సినిమాతో బాలీవుడ్ లో రష్మిక మందన సూపర్ సక్సెస్ అందుకుంది. హిందీలో ఆమెకు అది మూడవ చిత్రం. మొదటి రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఇవ్వకపోయిన యానిమల్ సెన్సేషనల్ హిట్టుగా నిలిచింది. యానిమల్ తర్వాత హిందీలో రష్మిక మందన్నకి మంచి అవకాశాలు వస్తున్నాయి. ఈ బ్యూటీ సెలక్టివ్ గా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నెక్స్ట్ రష్మిక మందన్న సినిమాలో లైన్ అప్ చూసుకుంటే విజయ్ దేవరకొండకి జోడీగా రాయలసీమ బ్యాక్ డ్రాప్ మూవీ చేయబోతోంది. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కనున్న డ్రాగన్ మూవీలో రష్మికను హీరోయిన్ గా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. హిందీలో ఓ యంగ్ హీరోతో మూవీ లైన్ లో ఉంది. ఇవి కాకుండా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ఫీమేల్ సెంట్రిక్ మూవీ కూడా రష్మిక మందన చేస్తోంది. ఈ మూవీ షూటింగ్ దశలో ఉన్నట్లు సమాచారం. మేగ్జిమమ్ రష్మిక మందన చేతిలో అన్ని పాన్ ఇండియా చిత్రాలే ఉన్నాయి. పుష్ప ది రూల్ మూవీ డిసెంబర్ 6న రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తర్వాత రష్మిక ఇమేజ్ మరింత పెరిగిపోతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ బ్యూటీ 5 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఒక వేళ వరుసగా పాన్ ఇండియా సక్సెస్ లు అందుకుంటే రెమ్యునరేషన్ భారీగా పెంచే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో రష్మికకి 43.6 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. సౌత్ లో అత్యధిక ఫాలోవర్స్ ఉన్న హీరోయిన్ గా రష్మిక మందన్న ఉంది. పాన్ ఇండియా స్టార్ గా మారిన తర్వాత ఆమె ఫాలోవర్స్ పెరిగారు. తాజా గా ఈ బ్యూటీ ఎల్లో కలర్ ట్రెడిషనల్ అవుట్ ఫిట్ తో ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. ఈ ఫోటోలని ఏకంగా 9.78లక్షల మంది లైక్ చేశారు. ఈ పిక్స్ తో రష్మిక చాలా క్యూట్ గా అచ్చ తెలుగు అందంలా మెరిసిపోతోంది. ఈ ఫోటోలకి ఆమె ఇంటరెస్టింగ్ కొటేషన్ కూడా ఇచ్చింది. నేను ఎల్లో కలర్ ని ఎక్కువగా ఇష్టపడటానికి కారణం ఏంటో తెలుసా%" % ఇది సన్ లైట్ ని, ఫ్లవర్స్ అందాన్ని, సంతోషాన్ని, ఆనందాన్ని ఇచ్చే దయని మనలో రిఫ్లెక్ట్ అయ్యేలా చేస్తుంది అని చెప్పుకొచ్చింది. ఈ ఫోటోలలో రష్మిక అందంతో మెరిసిపోతుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773